

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జియాగుడ శ్లోక స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ స్కాట్ యూనిఫాంలో ఆకట్టుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు..
నవతెలంగాణ-ధూల్ పేట్

1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com



బోగులకుంట మయూర్ పాన్ షాప్ లైన్‌లో వినియోగదారులు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో.. ప్రతిరోజు అటుగా వెళ్లేవాహనదారులకు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్.రాంబాబుకు ఫిర్యాదు చేసిన గన్ ఫాండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా తదితరులు..
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై
ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి



- ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల మధ్యలో విద్యార్థులను బలి చేయకండి
- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు

నవతెలంగాణ-ముషీరాబాద్

డిగ్రీ కళాశాలల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి...ప్రభుత్వం ప్రయివేటు విద్యాసంస్థల మధ్యలో విద్యార్థులను బలి చేయకండి అని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు అన్నారు. మంగళవారం విద్యానగర్ సీపీ భవన్‌లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాల బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ బంద్ వలన మధ్యతరగతి విద్యార్థుల చదువు ఆగమయ్యే పరిస్థితి నెలకొంది. ఒకపక్క డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులు కట్టి..ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వేళ డిగ్రీ కళాశాలల బంద్ చేయడంతో పేద విద్యార్థులందరూ విద్యకు దూరమై ఆగమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. గత నెల రోజుల నుండి విడుదల చేయాలని ప్రధాన డిమాండ్‌తో డిగ్రీ కళాశాల యజమాన్యాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి.. ప్రత్యక్ష ఆందోళనలకు దిగి ధర్నాలు, రాస్తారోకోలు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించిన సందర్భంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రయివేటు యాజమాన్యాలతో చర్చలు జరిపి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు అన్నారు. కనీసం ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం తోనే నేడు వారు డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించమ ని డిగ్రీ కళాశాలల ప్రయివేటు యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగామంటూ ప్రకటించాయి. కావున తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపట్టుతా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, జిల్లా నాయకులు కె. ఝాన్సీ, జి. యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల
జిల్లాకు రోల్ మోడల్‌గా నిలవాలి

- ప్రతి పాఠశాలలో హెల్త్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యంగిస్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల టాయిలెట్‌లో నాప్‌కిన్ డిస్పోజల్ మెషీన్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాతలు అని, యువత శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా, ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ఆజంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్‌లో నాప్‌కిన్ డిస్పోజల్ మెషీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుతుక్రమం ప్రకృతి పరమైన చర్య అని దాని గురించి అపోహ, అపనమ్మకాలు, మూఢనమ్మకాలు వీడనాడాలన్నారు. నేటి బాలలే భావి భారత పౌరులని, భవిష్యత్ నిర్మాతలన్నారు. యువత శారీరకంగా దృఢంగా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. యంగిస్తాన్ ఫౌండేషన్ ద్వారా అజాంపూర ప్రభుత్వ పాఠశాలలోని టాయిలెట్‌లో బాలికల కోసం ఇన్సినరేటర్ (నాప్‌కిన్ దహన యంత్రం) సురక్షితమైన రుతుస్రావం కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ యంత్రమును బాలికలు ప్రతి ఒక్కరూ వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఏమైనా మరమ్మతులు వస్తే వెంటనే తెలియజేసి బాగు చేయించాలన్నారు. ఆజంపుర పాఠశాలలో హెల్త్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. జిల్లాలోని 384 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో హెల్త్ క్లబ్ ఏర్పాటుకు ఈ పాఠశాల రోల్ మోడల్ గా నిలవాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు. మనం మంచిగా ఉండి పదిమందికి ఆదర్శంగా నిలవాలన్నారు. టీఎస్ఐసీ, అల్టిమేట్రిక్, యంగిస్తాన్ ఫౌండేషన్ ఆదర్శంగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం ఇన్సినిరేటర్‌లను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని హెల్త్ క్లబ్ అంబాసిడర్లకు శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ప్రత్యేక అధికారి జీఎం ఇండస్ట్రీస్ పవన్ కుమార్, డిప్యూటీ ఐవోఎస్ నిజాముద్దీన్, డిప్యూటీ ఈవో విజయ, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, తాసిల్దార్ వీరాబాయి, యంగిస్తాన్ ఫౌండేషన్ అరుణ్ ఎలమటి, టీఎస్ఐసీ కృతిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'మతతత్వ దాడులకు వ్యతిరేకంగా
'చలో ఢిల్లీ' పేరిట భారీ బహిరంగ సభ'

- టీపీసీసీ ఎస్సీ విభాగం అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత దశాబ్ద కాలంగా దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న మతతత్వ దాడులకు వ్యతిరేకం గా ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని టీపీసీసీ ఎస్సీ విభాగం అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన భారీ బహిరంగ సభకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు తెలంగాణ రాష్ట్రం నుంచి 30 వేల మంది, దేశం నలుమూలల నుంచి రెండు లక్షల మంది పాల్గొంటున్నారని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, నాయకులు కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు గడ్డమీది సంపత్, సూరారం నరసింహ, జి.రవితేజ, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

'డిసెంబర్, 9న హైదరాబాద్‌లో
రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

ధరణి తప్పులను - భూమాత డొల్ల తనాన్ని ఎత్తి చూపుతూ, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. డిసెంబర్, 9, న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి అని తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సు కార్యక్రమంకు సంబందించిన కరపత్రంను యస్.వి.కే వద్ద తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, న్యాయవాది కట్టా భగవంతరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబర్ 9,2023 న ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి దాదాపు సంవత్సరం కావస్తుంది. కానీ మూడు విడుతలుగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 40 శాతం మందికి మాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచినాడు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ 49,500 కోట్లు రూపాయలు అంచనా వేయగా దాన్ని 31 వేల కోట్లకు కుదించారన్నారు. చివరికి 17869.26 కోట్లు మాత్రమే రద్దు చేశారు. ఈ విధానం రైతులను నిలువునా మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. రైతులకు పంట రుణాల మాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. పత్తి, వరి తదితర ధాన్యాలు పండించిన రైతులను గ్రామాల్లో దళారీలు మోసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలన్నారు. వ్యవసాయ రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలను ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అట్లాగే గత శాసనసభ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పలు వాగ్దానాలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో పడేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంవత్సరము కావస్తున్నప్పటికీ ఇంతవరకు ధరణి పోర్టల్‌ను ఏ సముద్రంలో పడేసింది లేదనీ,సంపూర్ణ ప్రక్షాళన చేసింది లేదనీ ఎద్దేవా చేశారు. రైతు-కూలీ భరోసా, ధాన్యం పంటల బోనస్, నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. నూతనంగా రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 15000 రూపాయలు అందించాలని తెలిపారు. కవులు రైతులకు రుణమాఫీని, రైతు భరోసాను అందించాలని, ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళనకు-ఫార్మా కంపెనీలకు పొసగదని అంటూ.. లగచర్ల ఘటనపై ప్రజా కమిటీ ఇచ్చే విచారణకు ఆదేశించాలని.. ఫార్మా అనుమతులన్నీ రద్దుచేసి హైదరాబాద్ మహానగరంతో పాటు, సారవంతమైన తెలంగాణ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి రాష్ట్ర నాయకులు: జి.వెంకటేశ్వరరావు, రవిచంద్ర, యాదయ్య, రమ, రమేష్, సరస్వతి పాల్గొన్నారు.



'23న విజయగాథ, నిశ్శబ్ధ, శబ్ధ తరంగం పుస్తకాల ఆవిష్కరణ సభ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బొజ్జా తారకం ట్రస్ట్, బోయి విజయ భారతి స్మారక సంచిక కమిటీ ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ సభ.. ఈ నెల 23వ తేదీ శనివారం సాయంత్రం పబ్లిక్ గార్డెన్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరుగుతుందని కమిటీ కన్వీనర్ సజయ, ట్రస్ట్ కో-ఆర్డినేటర్ గనుమల జ్ఞానేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో 'విజయగాథ' (డా.బోయి విజయ భారతి స్వీయ చరిత్ర), 'నిశ్శబ్ద శబ్ద తరంగం', (డా.బోయి విజయ భారతి స్మారక సంచిక) పుస్తకాలను ముఖ్య అతిథులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, ప్రొఫెసర్ రమా మెల్కోటి ఆవిష్కరిస్తారన్నారు. విశిష్ట అతిథులుగా డా.జస్టిస్ జి.చంద్రయ్య, ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్, గుత్తా జ్యోత్స్న, డా.సునీతారాణి, ప్రొఫెసర్ మహితా బొజ్జా, ప్రొఫెసర్ ఇ.సుధారాణి, డా.కోయి కోటేశ్వరరావు, గడ్డం ఝాన్సీ తదితరులు పాల్గొంటారని, ఈ సభకు డా.బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ డా.కె.లింగయ్య అధ్యక్షత వహిస్తారని వారు వివరించారు.

పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో బాలల గ్రంథాలయాలు కీలకం

- ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్-ధూల్‌పేట్

బాల చెలిమి రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం సహకారంతో హిమాయత్‌నగర్, హైదరాబాదులోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ కలిసి మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా "పిల్లల గ్రంథాలయాలు..వాటి ప్రాముఖ్యత" పై హైద్రాబాద్‌లోని రాష్ట్ర కేంద్ర కార్యాలయం అఫ్జల్‌గంజ్‌లో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మెన్, బాలచెలిమి ప్రధాన సంపాదకులు వేదకుమార్ మణికొండ అధ్యక్షత వహించారు. అతికా అహ్మద్, డైరెక్టర్, చిల్డ్రన్స్ ఫైన్ ఆర్ట్స్ గ్యాలరీ, డా.రోహిణి చింత, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, హైదరాబాదు, కన్నెగంటి అనసూయ, బాలల కథా రచయిత్రి, కప్పురి కిషన్, ఆర్ట్ డైరెక్టర్. జవహర్ బాల్ భవన్, డా.ఉప్పల పద్మ, చిల్డ్రన్స్ స్టోరీ టెల్లర్, హైదరాబాదు, రాణి, చీఫ్ లైబ్రేరియన్, గెజిటెడ్ లైబ్రేరియన్ సి.అపర్ణ లైబ్రేరియన్ సి.అపర్ణ, కేసరి హనుమంత్ సహాయక లైబ్రేరియన్, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ డీన్ జి.రామాంజుల, బాలచెలిమి కో-ఆర్డినేటర్ శ్రీ.ఖైజర్ బాషా, వివిధ పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ లైబ్రరీల ప్రాముఖ్యతపై వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ.. నేటి సాంకేతిక పరిజ్ఞానం, అధ్యయనం-ఇంటెన్సివ్ వాతావరణంలో పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. ఆట మరియు చదవడానికి సమయం కేటాయించలేక బాల్యం కోల్పోతున్నారని తెలిపారు. చైల్డ్ రీడర్లు ఖాళీ సమయంలో పుస్తకాలను చదివి జ్ఞానం పెంపొందించుకోనే పిల్లల కోసం లైబ్రరీలను ప్రారంభించడానికి పౌర సమాజం ముందుకు రావాలన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలచెలిమి గ్రంథాలయం, రాష్ట్ర సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీతో కలిసి బాలల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు హైదరాబాద్‌లోని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల కోసం ప్రత్యేకంగా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలు మునుపెన్నడూ లేవని చెప్పారు. లైబ్రరీలను కేవలం పఠన స్థలాలుగా కాకుండా సమగ్ర అభివృద్ధికి కేంద్రాలుగా అభివర్ణించారు. యువకుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బాలల గ్రంథాలయాల కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖులందరూ నొక్కి చెప్పారు. గ్రంథాలయాలు కేవలం చదవడానికి మాత్రమే స్థలాలు కాదని, సృజనాత్మకతను, కల్పనను పెంపొందించే సమగ్ర అభివృద్ధికి కేంద్రాలు అని తెలిపారు. విభిన్న పుస్తకాలు, అభ్యాస సామగ్రికి ప్రాప్యతను అందించడం ద్వారా, పిల్లల లైబ్రరీలు చిన్న వయస్సు నుండే పఠనం, స్వతంత్ర అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచనలపై ప్రేమను ప్రోత్సహిస్తాయి అని తెలిపారు. పిల్లల కోసం ప్రత్యేకంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం కోసం నిర్వాహకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలు చైల్డ్ లైబ్రరీల భావనను ప్రచారం చేయడంలో పఠన ఆనందాన్ని జరుపుకోవడమే కాకుండా జీవితకాల అభ్యాసానికి, వ్యక్తిగత ఎదుగుదలకు పునాది వేస్తాయని పేర్కొన్నారు. బాలచెలిమి కోఆర్డినేటర్ శ్రీ ఖైజర్ బాషా ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.





దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో
పేదలకు అందుబాటులో లేని వైద్యం



- పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో సర్వే

నవతెలంగాణ-ముషీరాబాద్

దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్‌లో పేదలకు అందుబాటులో లేని వైద్యం అని పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ అన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీ అరికట్టాలని ఆందోళనలో భాగంగా మంగళవారం విద్య నగర్‌లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్ కి పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు ప్రతినిధి బృందం సర్వే చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే ఎస్ ప్రదీప్ మాట్లాడుతూ ట్రస్టు పేరుతో, ప్రభుత్వ రాయితీలు పొందే ఈ హాస్పిటల్‌లో వైద్యం మాత్రం పేదలకు అందుబాటులో లేదన్నారు. డాక్టర్ ఫీజు రూ.450 వరకు ఉందని, శిశువులను ఇంక్యుబేటర్‌లో పెడితే రోజుకి రూ.10 వేల నుంచి 15 వేలు తీసుకుంటున్నారని... ఇది భారమేనని పేషంట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉచిత పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించలేని స్థితిలో హాస్పిటల్ వ్యవహరిస్తుందని తెలిపారు. దీనిని పునఃపరిశీలన చేయాలని కోరారు. టెస్టులకు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, పిఓఎల్ పిఓడబ్ల్యు గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవికుమార్, బి.ఎస్ కృష్ణ, లక్ష్మీబాయి, వరలక్ష్మి, నిర్మల, ఎం.లత, బంగారు శ్రీనివాస్, రాజు, అంజి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్ట్

నవతెలంగాణ-ముషీరాబాద్

ద్విచక్ర వాహనాలను ఎలక్ట్రికల్ కట్టర్ ఉపయోగించి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బోలక్ పూర్ ప్రాంతానికి చెందిన సభావుద్దీన్ వెల్డింగ్ వర్కర్, ఇర్ఫాన్ బైక్ మెకానిక్, అన్వర్ ఈ ముగ్గురు జట్టుగా ఏర్పడి ముషీరాబాద్ ప్రాంతంలో ఇండ్ల ముందు పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను ఎలక్ట్రికల్ కట్టర్ సహాయంతో దొంగలిస్తు స్క్రాప్ దుకాణాల్లో భద్రపరుస్తున్నారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయని కేసులు నమోదు అవగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ నిందితులందరూ ఇదివరకే చాలా కేసుల్లో ఉండి, వివిధ పోలీస్ స్టేషన్లో నేరాలకు పాల్పడుతూ జైలుకు వెళ్లి వచ్చారు.



ఆర్టీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ముషీరాబాద్ డిపో నందు డిపో మేనేజర్ కిషన్ రావు ఆధ్వర్యంలో.. ప్రగతి రథచక్ర అవార్డు సంస్థ ఆర్టీసీకి అత్యధిక ఆదాయం తెచ్చిన సిబ్బందికి కండక్టర్లకు అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవర్లకు పారితోషకం అందజేశారు. ఈ అవార్డును హైదరాబాద్ రీజియన్ మేనేజర్ వరప్రసాద రావు చేతుల మీదగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ బాబు నాయక్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ జగన్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

- బీసీ నాయకులు లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ భుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ.. బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని 55% పైగా ఉన్న బీసీలకు అత్తెసరు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే : కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

ప్రజల సమస్యలను పరిష్కరిం చాడమే నా లక్ష్యమని స్థానిక కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నా రు. మంగళవారం ఎల్.ఎన్ నగర్ లో నూతనంగా నిర్మించిన పవర్ బోర్ పనులను ఆమె ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, శ్రీధర్, బాబు, జగన్, మల్లేష్, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు భారీగా నిధులు మంజూరు చేసినందుకు మంగళవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కంటోన్మెంట్ నీటి సమస్య ఇతర సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

సర్వేపై డిప్యూటీ మేయర్ సమావేశం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మంగళవారం పాల్గొని, వారి వివరాలను సర్వే అధికారులకు అందించారు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక స్థితి, ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి వారి జీవన విధానం పై సమాచారం సేకరించడం జరుగుతుదని, ఈ వివరాలు రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలకు పునాదిగా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ అధికారులు సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, అసి స్టెంట్ మున్సిపల్ కమిషనర్ చారిత్రా, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సహకారంతో సర్వే విజయవంతంగా జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వే చేస్తే కఠిన చర్యలు



- బాబా ఫసివుద్దీన్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేలో భాగంగా పాల్గొంటున్న ఎన్యుమరేటర్, సూపెర్వైజర్లతో కలిసి ఎస్ఆర్ఆర్ పురం సైట్-1 షహీద్ తుర్రేబాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఫసియుద్దిన్ ఎన్యుమరేటర్, సూపెర్వైజర్లను ఉద్దేశించి మాట్లడుతూ.. సర్వే నిర్వయించే సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా మాట్లాడినట్లు తెలిసిన, ఫోరంలలో తప్పుడు విషయాలను నమోదు చేసినట్లు తెలిసిన క్రిమినల్ కేసులు బుక్ చెయడంతోపాటు శాఖాపరమైన చర్యలను తీసుకొవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, వార్డ్ ఆఫిసర్ విశ్వపతి, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను చేపట్టాలి



- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో భవాని నగర్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను చేపట్టాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. మంగళవారం డివిజన్‌లో పర్యటించి సమస్య పరిష్కారం కోసం కాంట్రాక్టర్ పిలిపించి రోడ్డు పనిని వెంటనే చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సాయిల్, సుందర్, శేఖర్, రాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ వద్ద దుకాణాలు తొలగించిన పోలీసులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా మంగళవారం ఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్ రాజ్ పరివేక్షణలో ట్రాఫిక్ పోలీసులు బోయిన్పల్లి మార్కెట్ వద్ద రోడ్లు కబ్జా చేసి వ్యాపారాల నిర్వహిస్తున్న వారి దుకాణాలను తొలగించారు. బోయిన్పల్లి మార్కెట్ చౌరస్తా తరచూ ట్రాఫిక్ సమస్యతో రద్దిగా ఉంటుంది. గతంలో పలు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగి కొందరు ప్రాణాలు కోల్పోయారు. అందు చేత పలువురు వాహనదారులు, స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సైలు, కే. దేవీ దాస్, సాయి కృష్ణ, ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసులు, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, దుకాణాలను తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ, సీఐ రవికుమార్ మాట్లాడుతూ.. వ్యాపారులు ఎవరైనా పుట్ పాత్ ఆనుకుని వ్యాపారాలు చేయకూడదని హెచ్చరించారు. రోడ్లను కబ్జా చేసుకుని దుకాణాలు ఏర్పాటు వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని వాహనదారుల ప్రమాదాలు గురవుతున్నారన్నారు. ఇకపై ఎవరైనా రోడ్లను కబ్జా చేసుకుని వ్యాపారం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



పిల్లలు, మహిళల రక్షణపై అవగాహన ర్యాలీ



నవ తెలంగాణ-బంజారా హిల్స్

పిల్లల, మహిళల భద్రత శ్రేయస్సును పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్, తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్‌తో కలిసి క్వీన్స్ హై స్కూల్‌లో నాలుగవ వార్షిక చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 870 మంది బాలికలకు వ్యక్తిగత భద్రతా నైపుణ్యాలను నేర్పించడం, పిల్లల హక్కులు రక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా స్కూల్‌లో సురక్షా క్లబ్‌ను ప్రారంభం, చైల్డ్ సేఫ్టీ ర్యాలీ, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను చేశారు. ఇది విద్యార్థులకు సురక్షిత వాతావరణాన్ని అందించడంలో గొప్ప ముందడుగు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎ.లక్ష్మి ఉమెన్ సేఫ్టీ వింగ్ షీ మాడ్యుల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.శేఖర్ రెడ్డి ఉమెన్ సేఫ్టీ వింగ్ షీ మాడ్యుల్‌లు హాజరయ్యారు.ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ.లక్ష్మిఆర్.శేఖర్ రెడ్డి,లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కౌముది నాగరాజు, కీన్స్ హై స్కూల్ గౌరవ కార్యదర్శి గీతా మారుతి రావు ప్రిన్సిపాల్ జ్ఞాన సిరిలతో కలిసి స్కూల్లో సురక్షా క్లబ్‌ను ప్రారంభించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ... ఈ క్లబ్‌లో 5 మంది విద్యార్థులు, ఒక టీచర్, తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారనీ భద్రతా సమస్యలపై విద్యార్థులకు తోడ్పాటు నిచ్చేందుకు ఈ క్లబ్ ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఈ క్లబ్‌కి అవసరమైన మద్దతు అందిస్తుందనీ చైల్డ్ సేఫ్టీ ర్యాలీ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిందనీ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ఉత్సాహంగా "నా శరీరం నాది," "నా సరిహద్దులను గౌరవించండి," "నేను వద్దు అని చెప్పగలను", "రహస్యాలు లేవు, భయం లేదు" వంటి శక్తివంతమైన నినాదాలతో పాఠశాల ఆవరణలో నినాదించారని అన్నారు. ఈ ర్యాలీ వ్యక్తిగత భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం బాలల హక్కులపై అవగాహన పెంపొందించి రక్షణ, సరిహద్దులపై బహిరంగ చర్చలను ప్రోత్సహించడం కోసం నిర్వహించబడిందనీ, విద్యార్థులు భద్రతపై శ్రద్ధ వహిస్తామని, తప్పు అనిపించినప్పుడు మాట్లాడుతామని, తల్లి దండ్రులతో రహస్యాలు దాచమని ఇతరుల హద్దులను గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేశారనీ పేర్కొన్నారు. మీ భద్రత మాకు చాలా ముఖ్యమైనదనీ మీకు ఎప్పుడైనా భయం లేదా అసౌకర్యంగా అనిపిస్తే, నాకు నేరుగా ఫోన్ చేయండని లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు తన వ్యక్తిగత ఫోన్ నంబర్‌ను అందజేయడం, వారికి వెన్నుదన్నుగా ఉంటానని మాట ఇవ్వడం, వారి భద్రత కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్ చేస్తోన్న కృషిని రుజువు చేసిందనీ కొనియాడారు. ఈ సందర్భంగా లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్‌లో ఫౌండర్ కౌముది మాట్లాడుతూ.. పిల్లలకు వ్యక్తిగత భద్రతా నైపుణ్యాలు నేర్పించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే మా ముఖ్యమైన లక్ష్యమనీ ఉమెన్ సేఫ్టీ వింగ్ సహకారం ఈ లక్ష్యానికి బలాన్ని చేకూర్చిందనీ సంవత్సరం పొడవునా పిల్లలకు భద్రతా నైపుణ్యాలు నేర్పడంతో బాటు గత నాలుగేళ్లుగా మేము చైల్డ్ సేఫ్టీ వీక్ ద్వారా కూడా మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 2021లో చైల్డ్ సేఫ్టీ ప్లెడ్జ్ క్యాంపెయిన్, 2022లో అవగాహన ర్యాలీ, 2023లో శంకర్‌పల్లి మండలంలో 2000 మంది విద్యార్థులను చేరుకునే పోస్టర్ క్యాంపెయిన్ నిర్వహించామనీ 2024లో చైల్డ్ సేఫ్టీ వీక్లో భాగంగా ఈరోజు కీన్స్ హై స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం పిల్లల కోసం సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించడంలో మరొక ముందడుగుగా నిలిచింది. పెద్దలందరం కలిసి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పని చేద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ డైరెక్టర్లు శ్రీమతి హర్ష చావ్లా, శ్రీదేవి పుట్ట, శ్రీనివాస్, హరిత, జీనల్, భవాని జేఎన్‌టీయూ మేనేజ్మెంట్ కాలేజీ విద్యార్థులతో పాటు పాఠశాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తీర్పు వెలువడింది-ఫ్రీడంకి అనుకూలంగా..

- కోర్టురూమ్ క్యాంపెయిన్‌లో స్వచ్ఛత కోసం పోరాడిన ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్
- ప్రముఖ నటులు యాష్, రాధిక చేసిన ఆకర్షణీయమైన ప్రదర్శన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మీ ఆరోగ్యానికి తగిన న్యాయం జరిగిందా.. ఇది కేవలం ప్రశ్న కాదు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తమ ఆకర్షణీయమైన కొత్త యాడ్ క్యాంపెయిన్. 'కోర్టురూమ్'లో ఇది ఒక సవాలు. నాటకీయమైన, ఉత్సాహపూరితమైన కోర్టురూమ్ సెట్టింగ్‌తో ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ అందరికీ ఆరోగ్యం వంట నూనె కల్తీకి వ్యతిరేకంగా శక్తివంతమైన ప్రకటన చేస్తుంది. అన్ని సన్ ఫ్లవర్ నూనెలు ఒకే విధమైన స్వచ్ఛత, నాణ్యతను అందించవు వినియోగదారులు తమ ఇంటిలో వినియోగం కోసం నిర్ణయం తీసుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. తమ వంట నూనెను ఎన్నుకునేటప్పుడు స్మార్ట్ సమాచారంతో కూడిన ఎంపికలు చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం ఈ ప్రకటన లక్ష్యం. ఈ కేసు యొక్క తీర్పు దాని నాణ్యత స్వచ్ఛత కోసం విశ్వసించదగిన ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు అత్యధికంగా అనుకూలంగా ఉంది. ప్రముఖ బ్రాండ్ అంబాసిడర్లు యష్, రాధిక నటించిన కోర్టురూమ్ యాడ్‌లో యష్ అభిరుచిగల న్యాయవాదిగా కనిపించాడు. అతను ఆరోగ్యకరమైన వంట కోసం అవసరమైన స్వచ్ఛత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైనందుకు అనుకరణ నూనెలను పిలిచాడు. ఇది తీవ్రమైనప్పటికీ తేలికపాటి డ్రామాలో అతను ఉత్పత్తి లేబుల్‌లను తనిఖీ చేయడం వాటి సమగ్రతను సమర్థించే బ్రాండ్‌లను మాత్రమే ఎంచుకోని ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. ఈ ప్రకటన ఫ్రీడమ్ యొక్క 100% స్వచ్ఛమైన సన్‌ఫ్లవర్ ఆయిల్ గొప్పతనం తెలుపుతుంది. చూడటానికి అదే తరహాలో ఉన్న ఇతర నూనెలు నాణ్యతను అందించడంలో విఫలమవుతున్నాయని వెల్లడిస్తుంది. తమ ఆరోగ్యానికి సరైన వంట నూనెను ఎంచుకోవడంలో వారు పోషించే కీలకపాత్ర గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి కోర్టురూమ్ ప్రకటన రూపొందించబడింది. కోర్టు గది సెట్టింగ్‌ను ఉపయోగించడం ద్వారా సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ఎంపిక చేసుకునేటప్పుడు తేడాను చూపే సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకునేలా యాడ్ వీక్షకులను ప్రోత్సహిస్తుంది. మోసపూరిత ప్యాకేజింగ్ వినియోగదారులను ఎలా తప్పుదారి పట్టిస్తుందో తెలుపుతుంది. అవి నిజమైనవిగా కనిపించవచ్చు కానీ ఆరోగ్యకరమైన వంట కోసం అవసరమైన స్వచ్ఛత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమవుతాయని ప్రకటన ప్రభావవంతంగా వెల్లడిస్తుంది. ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్ మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సమాచారం, బుద్ధిపూర్వక ఎంపికలు చేయడం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తోంది. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ.. ఫ్రీడమ్‌తో మేము నమ్మకం, స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యతనిస్తాము. ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులు తమ వంట నూనెలు ఎంపిక చేసుకునేటప్పుడు వీటికి ప్రాధాన్యతనిస్తారు. మా కోర్టురూమ్ ప్రకటన ద్వారా ఉత్పత్తి నాణ్యతను గుర్తించడం. సమాచార ఎంపికలు చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం మేము లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. శ్రీ చేతన్ పింపాల్ఖుటే, జీఎం మార్కెటింగ్, జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మాట్లాడుతూ.. కోర్టురూమ్ ప్రకటన ఆరోగ్యకరమైన జీవనం కోసం సమాచార ఎంపికలతో వినియోగదారులకు సాధికారత కల్పించడంలో ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో కుటుంబాలు ఆరోగ్యకరమైన వంట నిర్ణయాలు తీసుకునేలాదాని స్థానాన్ని బలోపేతం చేసు కుంటుందని అన్నారు.

యాక్సిడెంట్ల అడ్డగా హిల్స్ ప్రాంత రహదారులు



నవతెలంగాణ-బంజారా హిల్స్

బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించిందిస్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1 రోడ్డులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పంజాగుట్ట నుంచి బంజారాహిల్స్ రోడ్డు వైపు వెళుతుండగా డివైడర్ మీదకు దూసుకువెళ్ళి కరెంట్ పోల్‌ను ఓ కారు ఢీ కొట్టింది. డ్రైవర్ నిద్ర మత్తులోకి వెళ్లడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్టు సమాచారం. ఈ ప్రమాదం జరిగినప్పుడు కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు తెల్సింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడనీ ఈ ఘటనపై సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసు అధికారులు సిబ్బంది ఘటనాస్థలికి చేరుకోని ప్రమాదానికి గురైన కారును సాఫ్ట్ వేర్ కంపెనీ ఉద్యోగులను పిక్ డ్రాప్ చేసే కారుగా గుర్తించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ముగిసిన సినిమాటిక్ ఎక్స్‌పో



నవతెలంగాణ-బంజారా హిల్స్

సినిమా నైపుణ్యత సాంకేతిక ఆవిష్కరణల గురించి తెలియజేసేందుకు నగరంలో ఏర్పాటుచేసిన సినిమాటిక్స్ ఎక్స్‌పో కార్యక్రమం మంగళవారం ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాటిక్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన పలు రంగాల సాంకేతికతను తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీ రంగానికి విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలకు సినీ హీరో సుధీర్‌బాబు, పీజీ విందా చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గ్రూప్స్ చైర్మన్ రమేష్ ప్రసాద్‌కు సినిమాటిక్ ఎక్స్‌పో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేసి సత్కరించారు. అనంతరం రెండు మిలియన్లకుపైగా ఆన్‌లైన్ ఓటింగ్‌తో ఫ్యాషన్, టెక్, ఫుడ్ వంటి 15 రంగాల్లో అసాధారణమైన కంటెంట్‌ను సృష్టించిన వారికి తెలుగు డీఎంఎఫ్ క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ సంస్థ అవార్డులను అందించింది. ఈ సందర్భంగా సుదీప్ ఛటర్జీ, సత్యాంశు సింగ్, ఇంద్రగంటి మోహన కృష్ణ వంటి ప్రముఖ వక్తలు.. స్టోరీ టెల్లింగ్, సినిమాటోగ్రఫీ, సినిమాల్లో సాంకేతిక పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా, కె.కె. సెంథిల్ కుమార్ సహా పలువురు ప్రముఖుల చేత ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సినిమాటిక్స్ ఎక్స్‌పోకు అపూర్వ స్పందన వచ్చిందని భవిష్యత్‌లో తాము ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

త్వరలోనే ఉద్యమ కార్యాచరణ



- బీఆర్ఎస్వీ

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్వీ సమావేశం మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ సమస్యలపైన, ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యల పైన భారీ ఎత్తున కార్యచరణ ప్రకటించబోతున్నాం అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ.. రాబోయే రోజుల్లో ఆందోళనలు చేపడుతమంటు హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ సమావేశంలో ఓయూ బీఆర్ఎస్వీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-బేగంపేట్

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్‌లో మంగళవారం ఒక ప్రత్యేక కార్యక్రమం సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. కోటా నీలిమ ఆదేశానుసారం నిర్వహించబడింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు, పౌరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మొదట ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల లువేసి నివాళులు అర్పించారు. దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఇందిరా గాంధీ నాయకత్వాన్ని, దేశ సంక్షోభ సమయాల్లో ఆమె తీసుకున్న సమర్థవంతమైన నిర్ణయాలను, మహిళలూ పేదల క్షేమానికి చేసిన కృషిని, దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేట్ స్థానికులకు మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ నాయకులు మల్లం రమేష్, డి. శ్రీనివాస్, విఎస్ నారాయణ, జి. లక్ష్మణరావు, మామిడాల బాలకృష్ణ, ఏం.జగదీష్, శ్యామ్, సిపి శంకర్, ఆర్ కృష్ణ, వేద ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డిరితో కలిసి భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కంటోన్మెంట్

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకుని మంగళవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ న్యూ బోయినపల్లిలోని ఇందిరా విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. దేశానికి మొదటి మహిళా ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని అన్నారు. గరీబీ హట్వావో నలభై మూడు రోజుల పాటు దేశమంతా ముప్పై ఆరు వేల మైళ్ళు పర్యటించి మూడువందల సభలు నిర్వహించి లక్షలమంది ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, రియాజ్, గుడ్డు, కుమార్, రాజు, ముకేశ్యాదవ్, చోటు, వందన, పద్మ, లతా, సోని పాల్గొన్నారు.



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండలోని ఎస్ఆర్ పురం సైట్ వన్ షాహిద్ తురేభాస్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో తొలి మహిళ ప్రధాన ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలను ఘనంగా బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసివుద్దీన్ నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బంజారా హిల్స్

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రోటరీ చౌరస్తా ఐమాక్స్ థియేటర్ ఎదురుగా నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ మంత్రివర్యులు గీతా రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకమయి కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ద్వారకమయి కాలనీ అధ్యక్షులు సుబ్బయ్య, భరత్ సింగ్‌లు మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌ను మర్యాదపూర్వంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పందిస్తూ ద్వారకామయి కాలనీలో రోడ్లు శాంక్షన్ అయి రెండు నెలలు అవుతుందనీ, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. స్థానిక సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

బాలకృష్ణాచారికి ఘన సన్మానం



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన వర్ణోజి బాలకృష్ణాచారి విశ్వకర్మ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీ వేదికగా విశ్వకర్మ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల శిల్ప యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనంతరెడ్డి, బొగ్గుల వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్లు వంగ వెంకటరమణారెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారంలో సర్కార్ ఉదాసీనత

- వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పెన్షనర్ల విజ్ఞప్తి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్
- అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శింస్తున్నదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నాయకులు అన్నారు. మంగళవారం "టాప్రా" మేడ్చల్-మల్కాజిగిరి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టాప్రా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార పగ్గాలు చేపట్టి ఏడాది కావస్తున్నా సమస్యల పరిష్కారానికి ఏమాత్రమూ చొరవ చూపడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ/డీఆర్ లను వెంటనే ప్రకటించి ఏరియర్స్ వెంటనే చెల్లించాలనీ, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలనీ, వేతన సవరణ రిపోర్ట్ వెంటనే తెప్పించుకుని 2023 జులై నుంచి అమలు చేయాలని, డిమాండ్ చేశారు. టాప్రా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శాఖ అధ్యక్షుడు వి.చెన్నకేశవులు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈఎస్‌హెచ్ కార్డులపై గరిష్ట పరిమితిలేని నగదు రహిత వైద్య చికిత్సలు అందించాలనీ, ప్రతి జిల్లాలోనూ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి టి.బాలగంగాధర రావు మాట్లాడుతూ అర్హత గల ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా (చేయూత) పెన్షన్లు అందించాలనీ, వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. టాప్రా జిల్లా ఉపాధ్యక్షుడు టి.నిరంజన్ మాట్లాడుతూ సీజీహెచ్‌ఎస్ ప్యాకేజీ ధరలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా సవరించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను మూడు నెలల్లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. టాప్రా జిల్లా శాఖ ఉపాధ్యక్షురాలు కమల కుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా గ్రాట్యూటీని రూ.20 లక్షలకు పెంచాలనీ, రూ.398తో నియమించబడిన స్పెషల్ టీచర్ల స్పెషల్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనెఫిట్స్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. టాప్రా జిల్లా ఉపాధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ, మల్కాజిగిరి ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.అశోక్, జి.ఆర్.విజయ్ కుమార్, టాప్రా ఆల్వాల్ ఏరియా కమిటీ కార్యదర్శి ఎస్.వై.కొండలరావు మాట్లాడుతూ బిశ్వాల్ కమిషన్ సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం మాదిరిగా 20 ఏండ్ల సర్వీస్‌కు 2018 ఆగస్టు 1 నుంచి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ అలవెన్స్‌ను రూ.600 నుంచి రూ.3వేలక పెంచాలనీ, సీనియర్ సిటిజన్లకు, ఇతర రాష్ట్ర రోడ్డు రవాణా బస్సుల్లో ఇస్తున్నట్టు ఛార్జీల్లో రాయితీ ఇవ్వాలనీ, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లకు కూడా రాష్ట్ర ఆవిర్భావ పారితోషికం ఇవ్వాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకయ్య, జె.వీరన్న, ఎస్.రఘురాం, ఎస్.సురేందర్, ఎం.జయ రాముడు, బి.వెంకటేశ్వరరావు, ఎస్.రవీందర్, పి.వాయు నందన రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులోని వివిధ కాలనీల్లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.21 లక్షలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. నాగారం మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీను గౌడ్, పాల్గొన్నారు.

మాల సమ్మేళనం, మాల సింహగర్జనను విజయవంతం చేయండి



- మల్కాజిగిరి నియోజకవర్గం మాల సంఘం నాయకులు
- అంబేద్కర్ భవన్‌లో కరపత్రంను ఆవిష్కరణ

నవతెలంగాణ-నేరేడ్ మెట్

నవంబర్ 22 వ తేదీన ఓల్డ్ నేరేడ్ మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగే మాల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మాలల సింహగర్జన కార్యక్రమానికి మాలలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మల్కాజిగిరి నియోజక వర్గం మాల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మల్కాజిగిరి ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో మాల సంఘం నాయకులు రాహుల్, అంజయ్య, కరంచంద్, గంగాధర కృష్ణ, ఎలిమెల జ్ఞానేశ్వర్, ఉపేందర్, ఆస శ్రీరాములు, నీలం సతీష్, లక్ష్మీపతిల ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన పోస్టర్‌ను, కరపత్రాలనులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. మాలల ఐక్యత చాటడం కోసం సింహ గర్జనకు తరలిరావాలని, ఈనెల 22వ తేదీన ఓల్డ్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్ మాల సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వివేక్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. సెప్టెంబర్ 2024 నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్ లకు, శ్రమిక్‌లను డిపో మేనేజర్ సుధాకర్ శాలువా కప్పి,ప్రశంస పత్రలను అందజేసి సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ బోర్డు సభ్యులైన బి.కిషన్, భూంరెడ్డిలను సిబ్బందికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత, డీఎం ఆఫీస్ సూపరింటెడెంట్ టి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ బ్లాక్ సూపర్ వైజర్లకు శిక్షణ



నవతెలంగాణ-శామీర్‌పేట

కలెక్టర్ ఆదేశాలమేరకు తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం శామీర్ పేట , మూడు చింతలపల్లి మండలాల తూంకుంట మున్సిపాలిటీ లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఎన్యుమరేషన్ బ్లాకు సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం సమస్యల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమములో శామీర్ పేట్ మండల ఎంపీడీఓ మమతభాయి, మూడు చింతలపల్లి ఎంపీడీఓ, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణ పనుల నాణ్యతపై అధికారులను నిలదీత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి వినాయకనగర్‌లోని గౌతమి స్కూల్ నుండి ఓల్డ్ మల్కాజిగిరి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వరకు దాదాపు రూ.2కోట్లతో వరద నీరు నివారణ కోసం చెప్పట్టిన బాక్స్ డ్రయినేజీ నిర్మాణ పనులలో మొదటి అంకంలో బజరంగ్ స్టోర్స్ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు డ్రైన్ గత 3నెలల నుండి పూర్తి కాగా మిగతా పనులను మొదలు పెట్టాల్సి వుంది. ఈ మధ్య కాలంలో అధికారులను ఇన్స్పెక్షన్‌కు పిలిచిన కార్పొరేటర్ శ్రవణ్, పూర్తయిన భాగాన్ని జేసీబీతో చదును చేయించి పైన రోడ్డు వెయ్యడానికి నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందని, రిస్టోరేషన్ పూర్తి కాకుండా మిగతా భాగాన్ని మంగళవారం కాంట్రాక్టర్ తవ్వడం, కనీసం బ్యారికేడ్లు ఏర్పాటు చెయ్యకపోవడం, ట్రాఫిక్ డైవర్షన్ కోసం ట్రాఫిక్ పోలీసులకు ఇన్ఫోర్మ్ చెయ్యక పోవడం పట్ల అధికారులను కార్పొరేటర్ శ్రవణ్ నిలదీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంటనే బ్యారికెడ్లుఏర్పాటు చేయించి, ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇప్పించడం జరిగిందని, ఎల్లుండి కల్లా రోడ్డు మొదలు పెట్టాలని, పనికి సంబంధించి పూర్తి వివరాలు, ఎప్పటికల్లా పూర్తి చేస్తారో, అన్ని వివరాలతో ఫ్లెక్సీ లను పని జరుగుతున్న స్థలంలో ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, పవన్, రవి, స్వాతి, రమేష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి మైనంపల్లి హనుమంతరావు పరామర్శ



- రూ.50వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సఫిల్ గూడలో రైల్వే స్టేషన్ వద్ద ఇటీవల మార్నింగ్ వాకింగ్ కు వెళ్ళి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలైన సీనియర్ విలేకరి లక్ష్మారెడ్డి ఈసీఐఎల్‌లోని సూర్య ఆర్తో హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న విషయంను తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం లక్ష్మారెడ్డిని మంగళవారం పరామర్శించారు. వెంటనే తక్షణ రూ.50 వేలు అందజేశారు. మల్కాజిగిరి కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు టీ వెంకటేష్ యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయంను లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి ఎస్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వెంకటేశ్వర్ రావు, వినోద్ యాదవ్, చంకు శ్రీనివాస్, లక్ష్మి కాంత్ రెడ్డి, షకీల్, ఇస్తారి, కన్నా తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలి



- పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల సర్వేనెంబర్ 747, 750 జమాలుద్దీన్ లేఔట్‌లోని లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న 1542 గజాల పార్క్ స్థలాన్ని కాపాడి, పార్కును అభివృద్ధి చేయాలని చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డికి ప్రజలు, పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం చైర్మెన్‌ను పోచారం మున్సిపల్ కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, నాయకులు అభవతి నరసింహ, కాలనీవాసులు సతీష్ రెడ్డి,శ్రీనివాస్, జానారెడ్డి, మహేందర్, వీరన్న, దయాకర్, శ్రీనివాస్, సత్య నారాయణ, అమర్, శ్రీకాంత్, శివ, మోహన్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికై మంగళవారం జి.హెచ్.యం.సి. జోనల్ కమిషనర్ రవికిరణ్ ను తన కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.కే.పురం బ్రిడ్జి మరమత్తులు వెంటనే చేపట్టాలని, మరమత్తులు చేపట్టే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక ఉపశమనం కల్పించాలని, అదే విధంగా బ్రిడ్జి వెడల్పు చేసేందుకు చొరవ చూపించాలని, ఎన్.ఎం.డి.సి నుండి జడ్.టీ.సీ చౌరస్తా వరకు బాక్స్ డ్రైన్ పనులు ఎస్.ఎన్.డి.పి. లో భాగంగా నిర్మించాలని, సి.ఆర్.ఎం.పి. పరిధిలోని అన్ని రోడ్లను రిపేర్ చేయాలని, యప్రాల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని, మౌలాలి మారుతి నగర్, ఆర్.టీ.సి.కాలనీ మెయిన్ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని, బలరాం నగర్ ఎస్.టీ.పి డీశిల్టింగ్ చేయాలని జోనల్ కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్,భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, బాచి, పేపర్ సీను, మౌసీన్, సురేష్, జనార్ధన్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం : బొంతు శ్రీదేవి



నవతెలంగాణ - చర్లపల్లి

ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం జోనల్ కమిషనర్‌తో కలిసి సమస్య ఉన్న కాలనీలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాల కాలనీలు చర్లపల్లి గ్రేవీ యార్డ్, కుషాయిగూడ, వివిఎస్ రెడ్డి నగర్, శివసాయి నగర్, సాయినగర్, కృష్ణారెడ్డి నగర్ ముంపుకు గురవుతున్న కాలనీలా సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అధికారులతో కలిసి జెడ్‌సి సమస్యను వివరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..చర్లపల్లి గ్రేవ్ యార్డ్ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌గా తీర్చిదిద్దాలన్నారు. ముంపుకు గురవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారం తక్షణమే చూపాలని హేమంత్ కుమార్‌ను కోరారు. జెడ్ సి స్పందిస్తూ.. చర్లపల్లి ప్రజలకు ఈ రెండు ప్రధాన సమస్యలను అతి త్వరలో పరిష్కారం చూపుతానని, గతంలో కూడా అనేకసార్లు కార్పొరేటర్ ఈ సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్, డిసి జగన్, ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, ఏఎంసి డైరెక్టర్ నాగ్గిళ్ళ బాల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్, రాజు గౌడ్, పాండు ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంగిన బ్రిడ్జి పరిశీలన : మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ - పోచారం

ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలో కుంగిన బ్రిడ్జిని మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మంగళవారం పరిశీలిచారు. అతి త్వరలో మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, ఏఈ మహిపాల్, నాయకులు నీరుడి శ్రీనివాస్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పాల్కం వెంకటేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే మర్రి నివాళి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ నాయకులు కి.శే. పాల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా వద్ద నున్న గాంధీ పార్క్‌లో ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, మేకల రాము యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, వంశీ ముదిరాజ్, కృష్ణ యాదవ్, నర్సింలు గౌడ్, తులసి సురేష్, ఉస్మాన్, భాగ్యానందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ అసోసియేషన్


మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కోయ అజిత్ కుమార్




నవతెలంగాణ - చర్లపల్లి

ఆప్టోమెట్రిస్ట్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా మల్లాపూర్ వాసి కోయ అజిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేడ్చల్ జిల్లా ఆప్టోమ్స్‌కు జిల్లాలో ఉన్న ఆప్టోమ్స్ సమస్యలు పరిష్కరించడం కోసం అందుబాటులో ఉంటానన్నారు. అవసరం అయితే రాష్ట్ర కమిటీ సహాయం తీసుకోని సమస్యలను పరిష్కరిస్తాను తన వంతు కృషి చేస్తానని అన్నారు.

చెట్టును ఢీ కొన్న స్కూల్ బస్సు





- విద్యార్థులకు స్వల్పగాయలు, పోలీసుల అదుపులో డ్రైవర్

నవతెలంగాణ-కీసర

ఓ ప్రయివేట్ పాఠశాల బస్సు అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టడంతో విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులు స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటన మంగళవారం కీసర మండలంలోని కుందన్‌పల్లి చౌరస్తా సమీపంలో జరిగింది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చీర్యాలలోని డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ పాఠశాల బస్సు ఉదయం కీసర, కీసరదాయర, రాంపల్లిదాయర, గోధుమకుంట, కుందన్‌పల్లిలో విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా కుందన్ పల్లి చౌరస్తా సమీపంలోకి రాగానే అకస్మాత్తుగా ఎదురుగా కారు వచ్చింది.ా క కారును తప్పించబోయి డ్రైవర్ బస్సును పక్కకు తిప్పాడు. వేగంగా ఉన్న బస్సు అదుపు తప్పి మొదట రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి అలాగే చెట్టును ఢీ కొట్టింది. బస్సు ఢీ కొట్టడంతో మూడు స్తంభాలు విరిగిపోయాయి. సరిగ్గా అదే సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 40 మంది విద్యార్థులున్నారు. వారికి స్వల్పగాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ రాజు వెంటనే బస్సును అక్కడే వదిలేసి పోలీస్ స్టేషన్ లొంగిపోయాడు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకు గురయ్యారు. తమ పిల్లలను వాహనాల్లో ఇంటికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు
- కుషాయిగూడ బస్ డిపో వద్ద ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ.శ్రీనివాసులు అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కుషాయిగూడ బస్సు డిపో వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. కార్మికులు ప్రశ్నించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. దీనిని ఆసరాగా తీసుకున్న డిపో మేనేజర్, ఇతర ఉన్నతాధికారులు తమ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని తెలిపారు. పని గంటలు పెంచి కార్మికులపై భారం పెంచేశారని చెప్పారు. వారంలో ఆరు రోజులు సింగల్ క్రీమ్ డ్యూటీలు చేయిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్ చేసి డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఓవర్ డ్యూటీలు చేయాలని మహిళా కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. మహిళలతో అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారని తెలిపారు. అలా చేయని పక్షంలో సెలవులు ఇవ్వమని వేధింపులకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతులు ఇస్తామని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మాయమాటలు చెప్పిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. 2017 వేతన పెంపుదల ఏకపక్షంగా చేసి ఎరియర్స్‌ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామనడం అన్యాయం అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాయడం దుర్మార్గం అన్నారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునికరిస్తుండడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ ప్రసాదు,కే వీ. చారి, డీకే. దుర్గయ్య, శివ నారాయణ, సఫియా సుల్తానా, జె. వెంకటేష్, దేవి రెడ్డి, పోతురాజు, కృష్ణారెడ్డి మన్మధరావు, డి. శ్రీనివాస్, సుధాకర్, రామాంజనేయులు, సాంబ, హర్ష పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిది లోని 33/11 కె వి పరిధిలోని నరసింహ నగర్, శివ హోటల్, ఏపీ కాలనీ, ఎన్టీఆర్ నగర్, ఎస్ ఎస్.నగర్, మీర్పేట్, సాయి గార్డెన్స్, నోమా టాకీస్ ప్రాంతంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాల్సిందిగామల్లాపూర్ విద్యుత్ అధికారి నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు.



చర్లపల్లి రజక సంఘం నాయకుడు మొగిలి సత్తయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకి సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ - చర్లపల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

గోల్డ్ మెడల్ సాధించిన క్రీడా కారిణికి అభినందనలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రపంచవ్యాప్తంగా జరిగిన కోకో జట్టు పోటీలకు, తెలంగాణ రాష్ట్రం బాలనగర్ డివిజన్ సాయినగర్‌కు చెందిన.. గోపాల్ నాయక్ కూతురు వినీత కోకో జట్టు పోటీలలో ప్రథమ బహుమతి గా గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఈ సందర్భంగా వనితను తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన అమ్మాయి, దేశంలో జరిగే పోటీలలో ప్రథమ బహుమతి గెలిచిన జట్టులో ఉండటం గర్వంగా ఉందని అన్నారు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా థాయిలాండ్‌లో జరిగే పోటీలలో ఎంపిక అయిన వనితకు అండగా ఉంటామని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హెచ్‌ఎంటీ విద్యుత్ సబ్ స్టేషన్11/33 కెవి.లో ఫీడర్ల మరమ్మతుల(షట్ డౌన్)కారణంగా బుధవారం చింతల్ ఏరియా,ద్వారకానగర్, అయ్యప్ప స్వామిఆలయం వీధి,చింతల్ మెయిన్ రోడ్,గణేష్ నగర్,మాణిక్యనగర్ తదితర ప్రాంతాలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని,దీంతో పాటు చింతల్ శ్రీ సాయి కాలనీలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శ్రీ సాయి కాలనీ, పట్వారి ఎంక్లేవ్, నందనగర్,వెంకట్రామిరెడ్డి నగర్, గాంధీ నగర్, సిలారుగూడెం, మారుతినగర్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ.సిహెచ్.రాములు మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యల పై ఉద్యమ కార్యాచరణ..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యాచరణయే ప్రధాన లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్ అన్నారు. మొగల్ పుర ఉర్దూగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) పార్టీ సౌత్ జిల్లా నాలుగవ మహాసభలు నవంబర్ 23, 24న ఇబ్రహీం నగర్‌లోని హుస్సేన్ ఆలం, పాల్కి గార్డెన్ ఫంక్షన్ హాల్ జరగనున్నాయన్నారు. ఈ మహాసభకి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర నాయకులు నగర వ్యాప్తంగా అతిథులు హాజరుకానున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యకలాపాలను సమీక్షించుకొని రాబోయే మూడో సంవత్సరాల ఉద్యమ కార్యాచరణ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజాస్వామ్యయుతంగా పాతబస్తీలో ఉన్న ప్రజా సమస్యలపై దీర్ఘంగా చర్చలు జరుగుతాయన్నారు. రాబోయే మూడు సంవత్సరాల ఉద్యమ కార్యాచరణ నిర్వహించబోతున్నామన్నారు. నగరంలో ముఖ్యంగా యువత, మహిళ కార్మిక, మైనారిటీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక నిర్వహించనున్నమని పేర్కొన్నారు. అనేక చారిత్రాత్మక కట్టడాలకు హైదరాబాద్ నగరం పేరుగాంచిందని, దేశవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారన్నారు. నాటి కట్ట డాలను భద్రపరిచి నిరుద్యోగ యువతీ యువకుల్ని ఉపాధి కల్పిం చడానికి ప్రభుత్వం ప్రణాళిక తయారు చేయాలని ఈ మహాస భల్లో తీర్మానించబోతున్నామన్నారు. పాతబస్తీ మెట్రో సమస్యల పై, ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను ప్రజలకు గుర్తు చేసి భవిష్యత్తు ప్రణాళిక తయారు చేస్తామన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో అమాయక 12, 13వేల పేదల ఇండ్లు అర్థాంతరంగా తొలగించడానికి ఖండిస్తూ ప్రత్యాయం చూపిన తర్వాతనే వాళ్లని తరలించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తామన్నారు. జీహెచ్ ఎంసీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని.. చెత్త రహితంగా మార్చాలని డిమాండ్ చేశారు. విద్యా వైద్యం మెరుగు పరచాలని స్థానిక సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణా ళిక నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలను విజయవంతం చే యాలని నగర ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు పార్టీ సభ్యు లు ఎం.మీనా, కోటయ్య, అబ్దుల్ సత్తార్, బాబర్ ఖాన్, శ్రవణ్ కుమార్, బాలు నాయక్, మెహబూబ్ అలీ, కృష్ణ, కిషన్, వసీం షకీల్, షేక్‌యాకూబ్ పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో ఇంటింటికి సీపీఐ (ఎం)ను ఆదరిస్తున్న ప్రజానీకం



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా సీపీఐ(ఎం) మూడో మహాసభలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా.. ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమం మంగళ వారం చేపట్టారు. ప్రజల హార్థిక ఆర్థిక సహకారం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి పి.సత్యం, బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రగతి నగర్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి పంచాయతీ అయిన తర్వాత సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో.. పంచాయతీ నిర్వహణ ఎంతో అభివృద్ధి పథంలో నడిచింది అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాలనీ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ పంచాయతీగా అవార్డును సైతం పొందటం సీపీఐ(ఎం) కృషి ఫలితమే అన్నారు. సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు ప్రగతి నగర్‌లో నిర్వహించటం కొరకు.. స్థానిక ప్రజానీకానికి వారి యొక్క హార్థిక ఆర్థిక సహకారం కోరుతూ.. ప్రచారం చేస్తున్న సందర్భంగా ప్రజానీకం ఎంతో మంచిగా ఆదరించారని కొనియాడారు. నిజాంపేట్ కార్పొరేషన్ అయిన తర్వాత కూడా సీపీఐ(ఎం) ప్రగతి నగర్ అభివృద్ధికి ఆరు మంది కార్పొరేటర్లు గెలుపొంది ప్రజానీకానికి మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంలో మంచి కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. భవిష్యత్తులో కూడా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రగతి నగర్ నిజాంపేట్ బాచుపల్లి అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు అన్నారు. నాయకులు కార్యకర్తలు అందరికీ స్థానిక సీపీఐ(ఎం) మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి



- తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి
- జీడిమెట్ల బస్ డిపో ముందు సీఐటీయూ ధర్నా
- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సీఐటీయూ మండల నాయకులు ఈ దేవదానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి..తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. జీడిమెట్ల బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నిర్వహించే బస్ డిపోల ముందు ధర్నాలలో భాగంగా జీడిమెట్ల బస్ డిపో ముందు ఉదయం 9 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సీఐటీయూ మండల నాయకులు ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ... 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలన్నారు. ఆర్టీసీ కార్మికులపై డిపో మేనేజర్ల నియంతృత్వ వైఖరి మార్చుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఉక్కు పాదం మోపి, కార్మికుల నుంచి ప్రశ్న రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడుపుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు డిపో మేనేజర్ నుండి ఆ పై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు పని వేళలు పని భారాలు విపరీతంగా పెంచారు. వారంలో ఆరు రోజులపాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేస్తున్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ కౌన్సిల్ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్పు వేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. మహిళలను కూడా మినహాయించడం లేదు. పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధ రాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారన్నారు. కొంతమంది కార్మికులు డబల్ డ్యూటీలు చేయడం లేదని.. నెలకి నాలుగు డబల్ డ్యూటీలు కచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని వారిపై చర్యలు తీసుకుంటామని... పర్మనెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని.. ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేశారు. ఇదే తరహాలో అనేకమంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో కూడా ఒక్కరోజు సెలవు పొందడం గగనంగా ఉంది. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైనది కాదన్నారు. తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిన ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదు. పైగా వెల్ఫేర్ కమిటీలను కొత్తవారితో నియమించాలని, ఆర్టీసీని ఆదేశించడం ద్వారా ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశం తమకు లేదని చెప్పకనే చెప్పిందన్నారు. 11 నెలలు గడిచిన రవాణా మంత్రి గాని, ఆర్టీసీ యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదు. 2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి ఏరియర్స్ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి అన్యాయం చేశారు. పార్టీ ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను అభిప్రాయాలను తీసుకోవడం లేదు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల భిక్ష కాదు. దశాబ్ద కాలం పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అన్నారు. ఈ ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం. యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం.. కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గం అయింది. ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉంది. అందుకే ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర కార్మిక వర్గం ప్రజానీకం యావత్తు అండగా ఉండాలని సీఐటీయూ పిలుపునిస్తుంది అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రావుల స్వాతి, శీను మల్లారెడ్డి, భాషా ఆంజనేయులు యాదవ రెడ్డి, తిమ్మప్ప, వీరేష, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన లిఖిత గౌడ్

ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం దీక్ష స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.లిఖిత గౌడ్ ఆదివారం ఘౌరంపేట్ లోని " బ్లూ వేవ్ స్విమ్ అకాడమీ" లో జరిగిన " స్టేట్ లెవెల్ ఫిన్ స్విమ్ కాంపిటీషన్ " లో ఎం. లిఖిత గౌడ్ 50 మీ, 100 మీ, 200మీ, 400 మీటర్ల ఫైనల్ లలో గోల్డ్ మెడల్ సాధించింది.50మీ అప్నియాలో కూడా గోల్డ్ మెడల్ సాధించింది. ఇంతటి ప్రతిభ కనబరిచిన లిఖిత గౌడ్‌ను దీక్ష స్కూల్ చైర్మెన్ పి.శివయ్య పుష్పగుచ్ఛం అందించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్కూల్ తరపునుంచి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. అదేవిధంగా డిసెంబర్‌లో జరిగే 'నేషనల్ లెవెల్ ఫిన్ స్విమ్మింగ్ కాంపిటీషన్' లో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివయ్య స్విమ్ కోచ్ విజయ్ సింగ్‌ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.వీరేశలింగం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు లిఖిత గౌడ్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- ప్రజా హామీలు ఎం నెరవేర్చావని విజయోత్సవ సభలు
- బీఆర్ఎస్‌లో గెలుపొంది పార్టీ మారిన వారికి తిరిగి పార్టీలో స్థానం లేదు : ఎమ్మెల్యే కృష్ణారావు
- కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ కాదు.. సంవత్సరీకం జరుపుకుంటుంది.
- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కి పని చేసే ప్రతి ఒక్కరికీ మంచి రోజులొస్తాయి : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎం సాధించావని విజయోత్సవ సభ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చావని ప్రజా పాలన విజయోత్సవ నిర్వహిస్తున్నరన్నారు. మంగళ వారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని, ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో.. ఎల్లమ్మ బండలోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్‌లో, బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందన్నారు. కౌన్సిలర్‌గా గెలుపొంది, వైస్ చైర్మెన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేసానని ఆయన గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని.. దానికి నిదర్శనం హైదరాబాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిడమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా.. కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన ఎవరు కూడా బాగుపడలేదన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రభుత్వానికి, పార్టీకి అదేగతి పడుతుందని అన్నారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్‌లో గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప.. కార్యకర్తలందరూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా. తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు. ఇక మీదట పార్టీ నుంచి వెళ్లిన వారికి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో స్థానం లేదన్నారు. ఇక్కడున్న నాయకుల్లోనే తర్వాత ఎమ్మెల్యేగా అయినా.. కార్పొరేటర్‌గా అయినా అవకాశం దక్కుతుందన్నారు.

అనంతరం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు.. సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని.. ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని విజయోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజా దేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, సంతోష్ రావు, రాములు గౌడ్, సమాద్, ఖాజా, జగదీష్, సాయి గౌడ్, ఉద్యమ కారులు సిల్వర్ మనీష్, మాచర్ల భద్రయ్య మహేష్, నాగేశ్వరరావు, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించే వైద్య పరీక్షలను పోలీస్ అధికారులు.. వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. ఉచిత మెగా వైద్య శిబిర ప్రారంభోత్సవంలో పోలీస్ అధికారులు, మంగళవారం బాలానగర్ జోన్ డీసీపీ కే.సురేష్, అడిషనల్ డీసీపీ, కూకట్‌పల్లి ఏసీపీ కే.శ్రీనివాస రావు, బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావుల చేతులమీదుగా వివేకానందనగర్ రిక్రియేషన్ క్లబ్‌లో వైద్య శిబిరం ప్రారంభించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఉచిత మేఘా మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ కోసం మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో, బాలానగర్ జోన్ పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు అందరూ చేరుకుని అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించుకోవచ్చని, ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాల ని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కే.ముత్తు, పోలీస్ అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగతిని పూర్తి చేయాలి



- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ సూచించారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్‌లో ఓపెన్ ప్లేస్‌లో రూ.70 లక్షల వ్యయంతో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను మంగళ వారం కార్పొరేటర్‌తో పాటు మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్‌లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఓపెన్ ప్లేస్‌లో చేపడుతున్న పార్క్, ఓపెన్ గార్డెన్ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఓపెన్ గార్డెన్‌లో పేద మధ్యతరగతి వారు చిన్న చిన్న శుభ కార్యములు ఏమైనా చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, అస్లం, సలావుద్దీన్, మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన చేసే పెదవుల కన్న.. సహాయం చేసే చేతులు మిన్న



- ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రార్థన చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని జగద్గిరినగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. మంగళవారం హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గిరినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరాధారణకు గురైన ఒంటరి,పేద విద్యార్థులు (తల్లి/తండ్రుల)23 మందికి (పదో తరగతి విద్యార్థుల)పరీక్ష రుసుము (సాయి సంజీవని మెడికల్ షాప్)అధినేత వై.శ్రీనివాస్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు చంద్రబోస్ రెడ్డికి పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు, విద్యార్థులకు వృద్ధులకు, వికలాంగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్‌ను, దాత వై.శ్రీనివాస్‌లను అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు విజయ కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకు వస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్,నాయకులు సయ్యద్ సాజిద్, రత్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3న బీఆర్ఎస్ పార్టీ కార్యలయం ప్రారంభం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పెట్ బషీరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న డిసెంబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గండి మైసమ్మలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో.. మేడ్చల్ జిల్లాకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు.

ఈ సమావేశంలో వారు జిలా పార్టీ కార్యాల ప్రారంభో త్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు-సభ్యులు, యువజన విభాగం నాయకులు-సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర గిగ్ ప్లాట్ ఫారం నూతన అధ్యక్షులుగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ముషీరాబాద్‌లో సీఐటీయూ నాయకులు శ్రీకాంత్, ఏఐటీయూసీ నాయకులు బి.వెంకటేశంల ఆధ్వర్యంలో సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపురం డివిజన్‌లో నిర్వహించిన కార్తీక మాసం శ్రీ అశ్వత్థ లక్ష్మి నారాయణ కళ్యాణం వేడుకలకు మంగళవారం యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్కేపురం ఇన్కామ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్, సరూర్ నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ శ్రీనివాస్ గురుమూర్తి అధ్వర్యంలో గోపూజ, ఉసిరి చెట్టు పూజ, రావి- వేప చెట్లను సాక్షాత్తు శ్రీ విష్ణుమూర్తి, లక్ష్మి అమ్మ వారి స్వరూపంగా కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ ప్రధాన కార్యదర్శి రామారావు, రమేష్ బాబు, ఉదయ్ భాను, మునేపల్లి శ్రీనివాస్, అంజనేయ ప్రసాద్, శ్రవణ్, నీలిమ, రాధ, అన్నపూర్ణ, స్వప్న, అర్చన, రాణి, పుష్ప విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

వికలాంగుల పెన్షన్ హామీని అమలు చేయాలి

- వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ హామీని అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ శ్రీకారం చేసిన రోజే వికలాంగులకు 6వేల రూపాయల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవరకు ఏ ఒక్క వికలాంగుడికి పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అలాగే వృద్ధులకు, వితంతులకు కూడా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ నెల 26వ తారీకు వరకు పెన్షన్లు అమలు చేయకపోతే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇంద్ర పార్కు వద్ద వికలాంగుల మహాధర్నా ను నిర్వహించనున్నట్టు తెలిపారు. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుండి వికలాంగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. వికలాంగుల సదరం స్లాట్సు ఆగిపోయి మూడు నెలలు గడిచిన ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. వికలాంగుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. టెంపరరి సర్టిఫికెట్లు రెన్యువల్ గడువు ముగిసి పెన్షన్లు ఆగిపోయి వికలాంగులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల వికలాంగుల పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో భద్రయ్య, మల్లేష్, వహీద్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరసింహ అధ్యక్షతన సీపీఐ శాఖ సమావేశం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ శాఖ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు శాఖ ఇంచార్జి కేతరాజు నరసింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ సభ్యత్వం, సీపీఐ పార్టీ వంద వసంతాలు, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో భారీ ర్యాలీ నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ ప్రజా సంఘాలు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సంఘాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగవల్లి యాదగిరి, ఐతరాజు భిక్షపతి, వేముల శ్రీనివాస సాగర్, మహిళా సంఘం నాయకురాండ్లు కామిల్ల చందన, ఏనుగంటి లక్ష్మి, ఓబీసీ మండల అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, తేరాల లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మి ప్రియ, అన్నపూర్ణ, ప్రభాకర్, శేఖర్, ఎనుగంటి నాంపల్లి నరేందర్, చంచల బాబు, లక్ష్మణ్, రామకృష్ణ, కత్తుల మురళి, తిప్పరాజు పుల్లయ్య, గోదాల రామకృష్ణ, రాము గౌడ్ సుల్తాన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఏపీఆర్‌పీఏ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పి. శివలింగం, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ స్వరాజ్ కుమార్‌లు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విధి లేని పరిస్థితిలో తాప్రా దశల వారీగా ఆందోళన పోరాట కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మొదటి దశగా ఈ నెల 5, 6వ తేదీలలో రాష్ట్రంలోని అన్ని ఎస్‌టిఓ, ఏపిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు గుర్తుచేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందచేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఆర్ వెంటనే విడుదల చేయాలి, ఈ కుబేరులో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి, వేతన సవరణ కమిషన్ రిపోర్టును అమలు చేయాలి, అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలి, మెడికల్ అలవెన్స్ రూ.600 నుండి రూ.3వేలకు పెంచాలి, సీనియర్ సిటిజన్స్‌కు టిజీఎస్ఆర్‌టిసి ప్రయాణ టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించాలి, మొదలగు 16 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేసినట్టు వివరించారు.

'ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న బడంగ్‌పేట్ చౌరస్తాలో కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరామ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, జంగయ్య గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, భీముడి చంద్రపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పార్వతి రవికాంత్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, సుభాన్ యాదవ్, భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

నేటి మహిళలకు ఇందిరమ్మ ఆదర్శం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఎన్నో కఠిన నిర్ణయాలు దేశం కోసం తీసుకున్నారని చెప్పారు. మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ హయాంలో జీతం తీసుకోకుండా కార్యదర్శిగా పని చేసి రాజనీతిజ్ఞురాలుగా పేరుగాంచారని గుర్తుచేశారు. దేశాన్ని 4 పర్యాయాలు పాలించిన ఉక్కు మహిళ ఎన్నో సంస్కరణలకు తెర తీశారని కొనియాడారు. సీలింగ్ యాక్ట్ ద్వారా పేదలకు భూములిచ్చి సంచలనం సృష్టించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మీడియా ఇంచార్జి కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కృష్ణా నాయక్, టీపీసీసీ కార్యదర్శి జానకిరాం, యాదయ్య, మురళీధర్ రెడ్డి, రాకేష్ గౌడ్, అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



'చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి'

నవతెలంగాణ-ఎల్బీనగర్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం మధుయాష్కీ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీ పని చేసుకునే కుటుంబాలకు చెందిన పిల్లలు చదువులో రాణిస్తూ... పట్టుదలతో ప్రయత్నించి ప్రో కబడ్డీలో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందన్నారు. విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీల కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ.. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారన్నారు. అనంతరం హెడ్ మాస్టర్ లక్ష్మీదేవితో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. విద్యార్థులకు కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అద్భుత ప్రతిభ కనబరుస్తున్న నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున అన్ని విధాలుగా సహాయం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాసా నాయకులు మేకల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ శీనివాస గుప్త



నవతెలంగాణ - నాగోల్

ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నాగోల్‌లోని ఈదమ్మ మాత తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, చుకయ్య, శంకర్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, మధు, కార్తీక్, విజయ్, సంజీవ్, విఘ్నేష్, చైతన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్‌లోని ఓ దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట్ మార్కెట్ యార్డ్(గంజ్)లోని దుకాణం నెంబర్ 392లో ఉన్న ట్రైన్ ఎంటర్ప్రైజెస్ నందు కొంతకాలంగా పేపర్ గ్లాస్ తయారీ జరుగుతుంది. మంగ ళవారం తెల్లవారుజామున దుకాణం పక్కనే ఉన్న చెత్తాచెదారానికి నిప్పు అంటిం చారు. ఆ సమయంలో దుకాణం మూసి ఉంది కానీ.. ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు పడి ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ. 8,50000 విలువచేసే గ్లాసులు కాలిపోయాయని యజమాని రాజేష్ తెలిపారు. మంటలు ఎగిసి పడటంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిందేమీలేదు



సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 12నెలల్లో చేసిందేమీలేదని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా తెలిపారు. అశోక్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హంగామా చూస్తుంటే 'మొగున్ని కొట్టి మగశాల కెక్కిన' చందంగా తలపిస్తుందని ఆయన అన్నారు. గడచిన 12 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, చీటికిమాటికి అధిష్టానం మెప్పు కోసం దాదాపు 20 నుండి 25 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సైతం తమ పదవులు కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు హామీలంటూ ఊదరగొట్టి, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిశోర్, పి.బాలరాజు గౌడ్, జి.యాదగిరి రావు, మేడిపల్లి శ్యామ్ సుందర్, తడక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అధికారులు పని చేయాలి



- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, హెచ్ఓడి లతో ప్రజావాణి, మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ స్థాయిలో ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్‌పైన ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు గల కారణాలు సంబంధిత అధికారులను అడిగారు. ఫిర్యాదుల పరిష్కారంపై విశ్లేషిస్తూ, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ప్రారంభ దశలోనే ఫిర్యాదు వచ్చినట్లయితే ఎంక్వయిరీ, తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని కలుపుకునేలా అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదులను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

సమస్య పరిష్కరించ గలిగినదైతే వారంలోగా పరిష్కరించాలని, పరిష్కారం కాలేనిదైతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్‌లో వస్తున్న ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, స్నేహ శబరీష్, సుభద్ర దేవి, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, సిఎంహెచ్వో పద్మజారాణి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్న 'మాతృ దేవోభవ'

- ఆరేండ్ల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు చేరిన బాలయ్య
- గట్టు గిరి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో మతి స్థిమితం కోల్పోయిన వారికి, అనాథలుగా రోడ్లపై జీవనం సాగిస్తున్న ఎంతో మందికి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తున్నట్టు నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా లింగాల తాలుక బాకారం గ్రామ నివాసులు దేరంగుల బాలయ్య.. ఇరవై ఏండ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. బాలయ్యకు మతిస్థిమితం తప్పడంతో ఇంటినుండి బయటికి వెళ్ళిపోయాడని పేర్కొన్నారు. అప్పటి నుండి వారి కుటుంబ సభ్యులు కూతుర్లు దివ్య, లావణ్యలు అతన్ని గురించి వెతకని చోటు లేదన్నారు. ఆరేండ్ల కిందట జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి ప్రాంతంలో మాసిన బట్టలతో రోడ్డుపక్కన దీనస్థితిలో పడుకొని ఉండగా బాలయ్యను గమనించి.. చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించినట్టు వెల్లడించారు. అతనికి ఎర్రగడ్డ మానసిక వైద్యశాలల్లో చికిత్సను అందించగా ఆరోగ్యం కుదుటపడిందన్నారు. అతని గురించి వివరాలు అడుగగా తను ఇరవై యేండ్ల కిందట హైదరాబాద్‌కు వచ్చి మేస్త్రి పని చేస్తూ జీవనం సాగించే వాడినని మాత్రమే తెలిపాడన్నారు. సరైన వివరాలు లేకపోవడంతో ఇంటికి పంపించలేదని, నెల రోజుల కిందట బాలయ్య కూతుర్లు ఆశ్రమంలో ఉన్న అభాగ్యులకు అన్నదానం నిర్వహించ దానికి ఆశ్రమానికి వచ్చారని, తమ తండ్రి తప్పిపోయాడని తెలిపారన్నారు. ఆచూకి ఇంతవరకు దొరకలేదని అన్నారని చెప్పారు. మరోసారి మూడు రోజుల కిందట మళ్లీ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేయడానికి వచ్చారని, అనుకోకుండా ఒక్కసారిగా బాలయ్యను చూసి గుర్తుపట్టిన కూతుర్లు భావోద్వేగంతో కన్నీళ్ళు కార్చారన్నారు. తమ తండ్రి కోసం తాము వెతుకని చోటులేదని, మళ్లీ చుస్తామనుకోలేదని చెప్పారని అన్నారు. అనంతరం తమ తండ్రిని ఆరోగ్యంగా అప్పగించిన ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరికి జీవితాంతం రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

డీ-సిల్టింగ్ పనులతో తగ్గిన ఫిర్యాదులు

- స్పెషల్ డ్రైవ్‌పై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష
- ఇప్పటివరకు 1000 కి.మీ పైపులైన్‌కు డీ-సిల్టింగ్, 80 వేల మ్యాన్ హెూళ్ల శుభ్రం
- అధికారుల పనితీరుపై సంతృప్తి
- మరింత కష్టపడితే లక్ష్యాన్ని సాధించవచ్చని వ్యాఖ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో రోజూ వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడం కంటే, అసలు ఆ ఫిర్యాదుల శాతాన్ని తగ్గించడమే అసలైన విజయమని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. 'సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్' లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎండీ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో ఇప్పటిదాకా రూ.8 వేల ప్రాంతాల్లో 1000కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపులైన్‌కు డీ-సిల్టింగ్ పనులు నిర్వహించినట్లు తెలిపారు. అటు 80 వేల మ్యాన్ హెూళ్లను శుభ్రం చేసినట్లు వెల్లడించారు. గత 46 రోజులుగా జరుగుతున్న ఈ డ్రైవ్‌లో క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చాలా సెక్షన్లు మంచి పనితీరు కనబర్చాయని ప్రశంసించారు. రోజూ వారీ పనుల్లో వారు ఎదుర్కొన్న సవాళ్ళ, అనుసరించిన వ్యూహాల్ని ఎండీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన టాప్-10 సెక్షన్ల అధికారుల్ని సత్కరించారు. 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌పై అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఎండీ వెల్లడించారు. ప్రజల నుంచే కాకుండా, ప్రజా ప్రతినిధులు సైతం సానుకూలంగా స్పందించారని చెప్పారు. వినియోగదారులకు మంచి సేవలు అందించి వారిని సంతృప్తి పరచడమే అధికారుల విధి అని పేర్కొన్నారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఎండీ ఆదేశించారు. సాధారణంగా తాగునీటి, సీవరేజ్ పైపులైన్ల విస్తరణ సమయంలో రోడ్డు తవ్వకాలను జలమండలి చేపడుతుంది. పని పూర్తి చేయగానే విధిగా రోడ్డు పునరుద్ధరణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటు ఇంకుడు గుంతల నిర్మాణంపైనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే కొనసాగించాలన్న ఆయన.. వాటిని నిర్మించుకోవాలని వినియోగదారులకు సూచించారు. నిర్మించుకోని వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్‌ను ఉపయోగంలోకి తెచ్చి, వాటిని ఇంకుడు గుంతలుగా మార్చాలన్నారు. గత రెండు నెలల్లో ఎంసీసీకి వచ్చిన ఫిర్యాదుల్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ సమీక్షలో వివరించారు. స్పెషల్ డ్రైవ్‌లో చేపట్టిన పనుల వల్ల రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదుల సంఖ్య తగ్గినట్టు ఆయన గుర్తించారు.



తగ్గుతున్న ఫిర్యాదులు..

ఈ స్పెషల్ డ్రైవ్‌లో ప్రధానంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై దృష్టి సారించామని ఎండీ తెలిపారు. అలాంటి వాటినే ముందుగా పరిష్కరించామని పేర్కొన్నారు. వాటికి పరిష్కార మార్గం చూపడం వల్ల.. రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు బాగా తగ్గిపోయాయని గుర్తించినట్లు ఎండీ చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు డేటా అప్ డేట్ చేయడం, అందులో పొరపాట్లకు తావు ఇవ్వకుండా పనులు నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తే.. డిసెంబర్ చివరి నాటికి రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30 శాతం తగ్గించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.



6
నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

ఘనంగా సుచిత్ర అకాడమీ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సుచిత్ర అకాడమీ తన 13వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను జరుపుకుంది. "తెలంగాణ ఇతిహాసమ్ సంపద యొక్క ప్రతిధ్వని" అనే థీమ్‌తో ప్రారంభించారు. మంగళవారం "సుచిత్ర ఇన్నోవేషన్ సెంటర్" ప్రారంభమైనది. ఈ వేడుక బుర్ర కథ ప్రదర్శనతో కొనసాగింది. రష్యాలో భారతదేశ మాజీ అంబాసిడర్ బలా వెంకటేశ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరు కాగా సుచిత్ర అకాడమీ వ్యవస్థాపక చైర్మెన్ కష్టం రాజుకు ప్రత్యేక జన్మదిన సంగీతంతో కొనసాగింది. వ్యవస్థాపక డైరెక్టర్ ప్రవీణ్ రాజు, ప్రిన్సిపాల్ మిస్ దీప కపూర్ ఉపన్యాసాలు స్ఫూర్తిగా నిలిచాయి. సుచిత్రా నెంబర్ 9 ఆలిండియా ర్యాంకింగ్‌ను ప్రదర్శించే రుబ్రిక్ సంస్థాపన ఉపశమనంగా ఉంది. టీఏఆర్‌జీవో తొలి వార్షికోత్సవ పోటీలో తండ్రుల ప్రోత్సాహం దఢ స్ఫూర్తిని చూపించాయి. సాయంత్రం "ఇతిహాసమ్" అనే బంగారు సాంస్కృతిక ప్రదర్శనలో ముగిసింది. అక్కడ విద్యార్థులు తెలంగాణ సుసంపన్న సంపదను ప్రదర్శనల ద్వారా క్రియాశీలంగా ప్రాణం పోశారు. విద్యార్థులు, సిబ్బంది చేసిన కృషికి ప్రశంసలు దక్కాయి.

హెచ్‌యూజే(టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ రి.నెం బి 2794 (టీడబ్ల్యూజే ఎఫ్ అనుబంధం) సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమ యింది. ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దఎత్తున జర్నలిస్టులు హెచ్‌యూజే సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధ సంఘంగా కొనసాగుతున్న హెచ్‌యూజే చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పనిచేసే సంఘం హెచ్‌యూజే మాత్రమేనని సోమయ్య తెలిపారు. హెచ్‌యూజే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక హెచ్‌యూజేకు జర్నలిస్టుల మద్దతు సంపూర్ణంగా ఉన్నదని చెప్పారు. ఈనెల 30వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ మాట్లాడుతూ హెచ్‌యూజే టీముకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల్లో విశ్వాసం నింపేలా హెచ్‌యూజే పని చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ఆకాంక్షించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాధిక మాట్లాడుతూ సంఘంలో మహిళా ప్రాధాన్యం పెరగాల్సి ఉందనీ, ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తొలి సభ్యత్వాన్ని ఫెడరేషన్ అధ్యక్షులు సోమయ్యకు హెచ్‌యూజే అధ్యక్ష,కార్యదర్శులు అరుణ్ కుమార్, బి.జగదీష్‌లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌యూజే నాయకులు రాజశేఖర్. నవీన్, పద్మరాజు, నాగవాణి, ప్రశాంత్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

'మా ఓల్డ్ ఏజ్ హోమ్' సందర్శన

నవతెలంగాణ-సిటీబ్యూరో



క్రిడన్ తెలుగు అసోసియేషన్, అండన్, సెక్రెటరీ, ప్రెసిడెంట్ ప్రవీణ్ వనస్థలిపురంలోని 'మా ఓల్డ్ ఏజ్ హోమ్'ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వద్దులు, వయోవద్దులను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు పెద్ది శంకర్‌కు వద్దుల సంక్షేమం నిమిత్తం అసోసియేషన్ తరుపున రూ.30వేల నగదును డొనేషన్‌గా అందజేశారు. పెద్ది శంకర్ లండన్‌లోని ఎన్నార్ఐ ల దాతత్వంనకు వద్దుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ వారు (ఎన్ఆర్ఐ తరుపున) తమ సహాయ సహకారములు కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆశ్రమంలోని వద్దులకు మరిన్ని అనువైన సదుపాయాలను ఏర్పాటు చేసి, వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల్కం ప్రశాంత్, నాగ మోహన్, పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024



- 'ప్రజా కళాయాత్ర'ను జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-2024" "ప్రజా కళాయాత్ర" ను జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రతి రోజూ 3 గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం గావించనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్, డీఆర్డీఓ అధికారి సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, టీఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారులు పాటలు పాడారు.

'దోమల కాయిల్స్, సాంబ్రాణితో సీఓపీడీ'కి ఛాన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దోమల కాయిల్స్, సాంబ్రాణి వల్ల సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుందనీ, శ్వాసకోస సంబంధిత వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ శుభకర్ నాదేళ్ల, కన్సల్టెంట్ క్లినికల్ అండ్ ఇంటర్వేషనల్ పల్మోనాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్ వారు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది సీఓపీడీ గురించి అవగాహన లేకుండా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంట్లో నిత్యం పూజలు చేయడానికి ఉపయోగించే సాంబ్రాణి, దోమల కోసం ఉపయేగించే కాయిల్స్ వల్ల వెలుబడే పొగ వల్ల సీఓపీడీ వచ్చే అవకాశం ఉందనీ, వాటితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సీఓపీడీ అంటే క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనీ, ఇది ఊపిరితిత్తుల నుంచి వాయుప్రసరణకు ఆటంకం కలిగిస్తుందనీ, ఊపిరితిత్తుల పరేన్చైమా (అల్వియోలీ), రక్త నాళాల నాశనం/నష్టం కలిగిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులు కాలక్రమేణా మరింత దెబ్బతినడంతో, శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. సీఓపీడీ అనే పదం దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ (బ్రోన్చియల్ ట్యూబ్స్ వాపు), ఎంఫిసెమా (గాలి సంచులకు నష్టం) కూడా కలిగి ఉంటుందనీ, ఊపిరితిత్తుల పెరుగుదల అవకముందే కొంతమందిలో సీఓపీడీ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఏడాదీ నవంబర్ 3వ బుధవారం ప్రపంచ సీఓపీడీ దినోత్సవంగా పాటిస్తారని తెలిపారు. కఫం రావడం, శ్వాస ఆడకపోవడం, గురక, ఛాతీ బిగుతు, అలసటతో దగ్గు రావడం సీఓపీడీ లక్షణాలు అని తెలిపారు. ఇన్హేల్డ్ థెరపీ అనేది సీఓపీడీ చికిత్సకు ఉత్తమ మార్గం అని తెలిపారు. స్వీయ వైద్యం చేయవద్దు అనీ, పల్మోనాలజిస్ట్ సూచించిన మందులను మాత్రమే తీసుకోవాలని సూచించారు. గోల్డ్ ఇంటర్నేషనల్ మార్గదర్శకాల ప్రకారం, సీఓపీడీ అనేది నివారించదగిన, చికిత్స చేయగల వ్యాధి అని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE:: MEDCHAL MALKAJGIRI DISTRICT AT : KUKATPALLY O.S. NO. 104 OF 2024

BETWEEN:
SMT. AKUMALLA VIJAYA & ANOTHER ....PLAINTIFFS
AND
1. The Deputy Commissioner, G.H.M.C. Circle 24, Kukatpally, Moosapet, Medchal Malkajgiri District-500 018. T.S.
2. The Tahsildar, Kukatpally Mandal, Kukatpally, Medchal Malkajgiri District.
3. All Concerned ....DEFENDANTS

To All Concerned

NOTICE

Please take notice that the above named Plaintiffs No.1 & 2 are filed a Suit for Declaration to Declare the Akumalla Virupakshaiah who is the Husband and Father of Plaintiffs No.1 & 2 as not traceable for the last 14 years and declare him as Civil Death and also declare the Plaintiffs No.1 & 2 are legal successors/Legal heirs of Akumalla Virupakshaiah, and his Suit Schedule property i.e. Flat Bearing No.507. (5th Floor) with built up area of 720 Sq Feet, Along with an undivided share of land admeasuring 20.00 Sq Yards or 16.72 Sq. Mtrs., (out of 777.00 Sq Yards) on Plot No.123/Map-1 and 122, In survey No.168, Bhagya nagar Co-operative Housing Society, Kukatpally Village and Municipality, Balanagar Mandal, Ranga Reddy District, now called Kukatpally Mandal, Medchal - Malkajgiri District, situated at Bhagyanagar Co-operative Housing Society, Kukatpally Village and Municipality, Bala nagar Mandal, Medchal Malkajgiri District., Telangana and bounded by:**NORTH :** Flat No.506. **SOUTH** : Flat No.501.**EAST** : Corridor. **WEST** : open to Sky.
The said case stands posted on **29-11-2024** for objections if any from all concerned.
Therefore, make it to be convenient to present at 10:30 A.M. on **29-11-2024** before the Hon'ble Senior civil Judge:: At Kukatpally, Medchal Malkajgiri District with your objections or claims if any. Failing which the matter will be heard and decided in your absence as per the records available on record Hence this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/-KASIREDDY SRINIVASULU, YETURU SRINIVASULU, J.NEELIMA A.ANUSHA, ADVOCATES,
Hyderabad, Cell No:9440085474

LOST OF PASSPORT

It is to inform the general public that, Mrs. Yancharla Nagaraja Madhurani Holder of Indian Passport No. W6142228 issued on 17-10-2022 at Hyderabad, India has been lost. If any person/s who finds it, are requested to return to us at the below mentioned address.
C/o. Yancharla Rathnakara Nagaraja, Villa No.4, Ramky CEO Enclave, Gachibowli, K.V. Ranga Reddy Dist., Telangana - 500 032.
Mobile No.: 98661 54724

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE-CUM- ADDL. CHIEF JUDICIAL MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DIST, AT:: MALKAJGIRI OS. NO. 355 OF 2024

BETWEEN:
1.Smt.DhumbalaAruna w/o Late D.Mahendar Reddy, Aged about 44 Years, Occ: House wife,
2.DhumbalaNithin Reddy s/o Late D.Mahendar Reddy,Aged about 22 years, Occ: Student,
3.DhumbalaVarun Reddy w/o Late D.Mahendar Reddy,Aged about 5 Years, Occ : Student,All are R/o H No. 9B-3, Balaji Nagar, Korremul, Telangana State.
The Plaintiff No.1 is a guardian of Plaintiff No. 3 (minor) Rep. by their natural mother DhumbalaAruna w/o Late D. Mahendar Reddy. ......PLAINTIFFS
AND
1.The Thahasildhar,Ghatkesar Mandal, Medchal-Malkajgiri District-501301
2.ALL CONCERN ....DEFENDANTS

TO,
ALL CONCERNED,
The Defendants are hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Late Sri.DHUMBALA MAHENDER REDDY. The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.2 and posted said suit on 05-12-2024for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble Court at 10:30 A.M. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble Court will proceed and dispose of suit hearing the other parties to suit.

//BY ORDER//
SD/- SMT.SHOBHA RANI, ADVOCATE
#13-13-130/1/2. P & T COLONY, ROAD NO.6,DILSUKHNAGAR, HYDERABAD -60.
LAWATU.A@GMAIL.COM
MOBILE NO.9491631375

IN THE COURT OF THE HON'BLE IIADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 214 OF 2022
IN
O.S.No. 186 OF 2017

Between:-
Smt.HanisanpallyNirmal. ...Petitioner / Plaintiff.
A N D
Sri.Chinnagari Ravinder Reddy & others. ...Respondents / Defendants.
1. Naaram Shanker S/o.Naaram Prakash,Age:36 years, Occ: Agriculture, R/o.H.No.3-3-55, Bhaghameer, Near Bala Anjaneyaswamy Temple, Kukatpally, Hyderabad. R-46.
2. Duddukuri Raghu Ram S/o. Krishnarjun Rao, Age:48 years, Occ: Business, R/o.Flat No.1111, Niharika Exotica, Lanco Hills Road, Near DPS Khaja Guda Gachibowli Hyderabad. R-49
WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.214 of 2022 to implead you (mentioned the above) as the defendants in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH, Advocate,
Sangareddy Town & District.
Cell:9032815639 / 9490184879

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: CHEVELLA O.S.No. 315 OF 2022 (Old O.S.No.107/2021)

Between:
Kadumuri Radhika & another ...Plaintiffs
And
Tanguturi Manemma &others ...Defendants
To
Kanumuri Gopala Raju S/o Kanumuri Suryanarayana Raju Aged about 72 yrs, Occ: Farmer, R/o.24-16-4, Kallakuri Varisteert, Near Rajarajeswari Municipal School, Sriramapuram, Bhimavaram, West Godavari, Andhra Pradesh-534202. ...Defendant No.2
Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Partition and Separate Possession and declaration to declare the registered documents as null and void and perpetual injunction in respect of suit schedule property against you and others the said case is posted on 29-11-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 29-11-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: SHADNAGAR O.S.No.50 OF 2023

Between:
Gongireddy Anup Reddy ...Plaintiff
AND
Mekala Venkateshwar Reddy & another ...Defendants
To
Bussu Krishnaveni W/o Chandrashekar Reddy, Aged about 55 yrs, Occ: Farmer R/o. H.No.17-1-473/32/33A, Krishna Nagar, St.Mathews School, Saidabad, Hyd-500058. ...Defendant No.2
Please take Notice that, the Plaintiffs have filed the above Suit for declaration to declare the registered sale deeds as null and void and perpetual injunction in respect of suit schedule property against you and others the said case is posted on 26-11-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 26-11-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
(D.VENKAT REDDY) Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad
Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD. O.P.NO.1285 OF 2024

BETWEEN:
Kathal Sabu. ...Petitioner
AND
Nandamuri Trasporters Rep by its Authorized Others. ...Respondents.
To,
1.Nandamuri Transpoters,Rep by Its Authorised Signatory, Nandamuri srinivas,Occ:Owner of Cement Lorry bearing No.TS-o7-UG-5167,R/o.H.No.12-1-485/52 EP ,Indrapastha Colony, Dhanalakahminagar,Saroor Nagar,Bandlaguda,Hyderabad. ...R1
Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 2-12-2024.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.M.Srinivas, Advocate
Flat No. 403, RK Residency, Medipally, Hyderabad

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT KARIMNAGAR M.V.O.P.No. 456 OF 2019

Between:-
Mandala Sathamma & Others ...Petitioners.
AND
Banavath Chender & Others ...Respondents
To
R-2, Gudipudi Ramakrishna S/o. Nageshwar Rao, Aged:30 years, Occ: Owner of the Lorry R/o. Plot No.306, Brundara Garden, White House Apartment, Guntur, Now at MIG-56, Balajinagar, Kukatpally, Hyderabad.
The above named petitioners have instituted the above MVOP against you. The notices sent to you through court and Reg. Post, are returned as un-served.
Take notice that the above case is posted on **06-12-2024 at 10:30 a.m.,** for your appearance and counter, if any?. You are hereby directed to appear in person or through Advocate, on the afore mentioned date and time and in case of making any default the petition will be determined in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/- E. MADHUSUDHAN RAO, ADVOCATE
Counsel for the Petitioners/ Appellants/ Petitioners. Karimnagar
Cell-9440070774

IN THE COURT OF THE PRL CIVIL JUDGE (SENIOR DIVISION) NARASARAOPET EA 68/2023 IN EP / 2023 IN OS 32 /2004

Javvadi venkata sesharatnamma ...Petitioner/DHR/ Plantiff
Nathani Ravindranath (died) and others - ..Respondents/JDR/Defefendants 1 to 7&8 to 10, LRS OF IJDR
To (R9)
Nathani Bhargavanand s/o Late Ravindranath VSR Residency Plot No 222 (1st Floor) Suvarna valley RTC colony miyapur Hyd.
పై నెంబరు అసలు దరఖాస్తులో మొదటి జే డి ఆర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చుటకు EA 68/2023 నెంబరున పిటిషన్ దాఖలు చేసి సదరు పిటీషన్లో మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వారసుల నోటీసులు పంపించినాను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టు వారు ఎదుట ది-11-12-2024 న ఉదయం10-30 గ లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యేంతరాలు తెలుసుకోగలరు లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడును.
వాయిదా తేది: 11.12.2024.

N. LAKSHMI NARAYANA Advocate
Flat Nos. 101 & 102, Nallapati Gruhakalpa Apartments #10-5-12, Arundelpet. Narasaraopeta-522601 Palnadu District A.P.

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.356/2022
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టంగుటూరు బ్రాంచ్, టంగుటూరు. ...వాది
Vs
కాకుమాని శ్రీలక్ష్మి & ఇతరులు ...ప్రతివాదులు
To
D2: కాకుమాని అనూష్య, D/o.లేట్ వెంకట శేషయ్య, R/o.జమ్ములపాలెం గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా. ప్రస్తుతం హైదరాబాద్ నివాసం.
వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నంబరున దావా వేయగా నోటీసు నిమిత్తం తేది: 25.11.2024 ఉదయం గం.10:30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ అభ్యేంతరాలు తెలుపుకొనని యెడల మీ పరోక్షముందు విచారించి తీర్మానించబడును.
(కోర్టు వారి అనుమతితో)
తేది: 17.10.2024.
ఒంగోలు.

ఇట్లు
ముదివర్తి రాఘవ రావు, పెట్లూరి వసుంధర, అడ్వొకేట్,
సీతారాంపురం, ఒంగోలు. ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 9490952792

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - II ADDL. METROPOLITAN MAGISTRATE, AT: KUSHAIGUDA O.S. No. 1094 OF 2024

Between:
1) Davinder Gill, W/o. Late D.S. Gill, R/o. Plot No.45, Sylvan Greens, Next to KV Bollarum, Yapral, Medchal-Malkajgiri District.
2) Kiran Deep Gill, W/o. Bhupinder Singh Khera, D/o. Late D.S. Gill, Presently residing at United Kingdom, N/o. Plot No.45, Sylvan Greens, Next to KV Bollarum, Yapral, Medchal-Malkajgiri District.
3) Raman Deep Gill, D/o. Late D.S. Gill, Presently residing at 1601 East High Land Ave, Apt 1059, Phoenix AZ-85016, USA. N/o. Plot No.45, Sylvan Greens, Next to KV Bollarum, Yapral, Medchal-Malkajgiri District.
4) Shubh Deep Gill, W/o. Karan Gosal, D/o. Late D.S. Gill, Presently residing at 28764 Vista Grand Dr, Hayward, CA-94544-6703, USA. N/o. Plot No.45, Sylvan Greens, Next to KV Bollarum, Yapral, Medchal-Malkajgiri District. **...Plaintiffs**
A N D
1) The Tahsildar, Alwal Mandal, Medchal- Malkajgiri District.
2) All Concerned ...Defendants
To,
All Concerned (D2)
Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of **Late Davinder Singh Gill,** who died intestate on **10.04.2024** Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **06.12.2024** at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **Y.V. RAMANA MURTHY,** Advocates,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
Mob: 9849727030

IN THE COURT OF THE IX th JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3203 OF 2023

Between:
UNION BANK OF INDIA Chikkadpally Branch, ...Plaintiff
AND
S.G.R. HOMES STORES ...Defendant
To
S.G.R. HOMES STORES, Rep. By Proprietor Mrs. Farheem Begum W/o. Mir Asif Ali, 2-1-332/A, Opp: To SBI Nallakunta, Hyderabad-500 044. ...Defendant.
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **22-11-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ, G.UMA MAHESHWAR REDDY, MD.KHALEEL, S.VINOD RAO, G.M. SULTAN, ADVOCATES
Flat No.103, First Floor, 1-1-694/103, M.G. Castle, Gandhi Nagar, Hyderabad-500080.
Mobile: 9246575902 /7075900010

IN THE COURT OF HON'BLE IIADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 172OF 2021
IN
O.S.No. 186 OF 2017

Between:-
Smt.HanisanpallyNirmal. ...Petitioner / Plaintiff.
A N D
Sri.Chinnagari Ravinder Reddy & others. ...Respondents / Defendants.
1. Karla Babu Amarnath S/o. K.M. Lingam, Age:73 years, Occ: BDL Employee, R/o.H.No.20-7, Ramkrishnapuram, Secunderabad-500556. R-3.
2. S.Devdutt W/o.Sundaram, Age:68 years, Occ: Retd.Emplyee in BDL, R/o. H.No.4-5-632, Kutbiguda, Hyderabad-500027. R-6
3. Manoharlal S/o.Surajlala, Age:90 years, Occ:Retd. emplyee, R/o.H.No. 719, Sardhar Bazar, Bollaram, Secunderabad-50010. R-7
4. Guruchidambar Dixit S/o.Gangadhar Dixit, Age: 58 years, Occ: Bank Employee, R/o.H.No.4-7-328, Esamma Bazar, Hyderabad. R-8
5. Kailash Chand Sharma S/o.Jagadish Prasad Sharma, Age:65 years, Occ:Service, R/o.H.No.21-2-766, Patel Market, Hyderabad-500002. R-10
6. U.Hanumanthrao W/o.Late U. Lingaiah, Age:60 years, Occ;Rete. Employee, R/o.H.No.4-107, Raidurg Village, Golconda Forte, Hyderabad-500008. R-11
7. M.Suresh S/o.Manoharlal, Age:69 years, Occ: Retd. Employee, R/o.H.No. 719, Sadar Bazar, Bollaram, Secunderabad. R-12
8. A.Sndhya Rani W/o.A.Mahipal Reddy, Age:60 years, Occ;Business, C/o.M/s. Ashok Engineering Corporation, Mahankali Street, Secunderabad. R-13.
9. K.Susheela W/o.K.Sathaiah, Age:80 years, Occ;House hold, R/o.H.No.18-9-226, Chandrayan Gutta, Hyderabad. R-14.
10. Suresh kumar Gupta S/o.Shammu Dayal Gupta, Age:66 years, R/o.Super Food Products, Flat No.91, Road No.22, IDA, Kathedan, Hyderabad. R-15.
11. K.Chandra Mohan S/o.K.Buchaiah, Age:80 years, Occ;Service, R/o.H.No. 18-9-237, Chandrayan Gutta, Hyderabad. R-16.
12. BalkeshwarOjhaSo.BalramOjha, Age:68 years, Occ;Service, R/o.Super Food Products, Plot No.91, Road No.22, IDA, Kathedan Hyderabad. R-17.
13. L.Srilatha W/o.S.praveen Kumar Reddy, Age:36 years, Occ:House wife, R/o.H.No.13-6-439/1/A/80, Balaji Nagar, Mahidipatnam, Hyd-500028. R-26.
14. K.Ashok Reddy S/o.K.Pitchi Reddy, Age:56 years, R/o.Flat No.305, Lakshmis SBI Homes,Mayuri Nagar, Miyapur, Hyderabad-500049. R-27.
15. Thathi Reddy Venkataramana Reddy S/o.T.Venkata Swamy,Age:52 years, R/o.H.No.3-5-90/9, 2nd Floor, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad. R-28.
WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.172 of 2021 to implead you (mentioned the above) as the defendants in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH, Advocate,
Sangareddy Town & District.
Cell:9032815639 / 9490184879.

IN THE COURT OF THE XIV ADDL. MM CUM PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR O.S.NO.850 OF 2024

Between:
Smt.Ngoju Varalaxmi & others ...Plaintiffs
AND
The Tahasildar, Abdulapurmet Mandal & Others ...Defendants
To:
ALL CONCERNED

SUMMONS

Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Nagoju Vamshi Krishna who died on 31-05-2024 and also his estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted to 16-12-2024 at 10.30 a.m. before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law,

Schedule of Property

All that the (Half Share of plaintiffs) in the House property bearing No. 3-73/87, constructed on Plot no. 410 North Part, admeasuring 150 Sq.Yards in Sy.Nos.376,400, 401, 402,404,405 & 406 situated at Pasmamla Village, Abdullapur met Revenue Mandal, Ranga Reddy District and bounded by:
North: Plot no.409, **South:** Plot no.410 South Part, **East:** 25" wide road ,**West:** Plot No. 420

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/- M/s.S.SHEKHAR REDDY, Advocates
D.No.3-9-419/1, Saraswathinagar Colony, Mansoorabad, Hyd-500074.
Mobile No.7989026886 & 9848092440.
Counsel for the Plaintiffs.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR O.S.No.818 of 2024

Between:
Smt.Rayabandi Lakshmamma and others ...Plaintiffs
AND
All concerned ...Defendants
To,
All Concerned
Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late Rayabandi Anantha Chary S/o. Chandraiah who died on 23-02-2008 in respect of Suit Schedule Property and the same has been posted on 25-11-2024. If any person(s) having any objection or claims, they may appear on 25-11-2024 at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the residential house bearing House No.2-72, admeasuring 460.7 Sq.Yds equivalent to 385.15 Sq.Mtrs, situated at Turkayamjal Village, Abdullapurmet Mandal (Ranga Reddy District, and bounded by :North: 15' Ft Road, South: 30 ft wide Road, East: Houses belongs to A.Pandu, T.Yadaiah, G. Ailaiah, and K. Sathaiah
West: House belongs to Madhu

\\By order of the court
M/s.K.Surender Reddy Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

IN THE COURT OF THE HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE –CUM –XIII ADDL. JUDICIAL METROPOLITAN MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR O.S.No.15 of 2023

Between:
Mr.Anupam Roy and another ...Plaintiffs
AND
ALL CONCERNED ...Defendant No.2
The General Public are herby informed that Mr.Anupam Roy and another have filed the above suit for declaration of legal heirs of Late Shikha Roy to declare their status as the legal heirs of Late Shikha Roy, particularly with respect to the Suit Schedule Property viz., "All that the semi finished Flat bearing No.201, in 2 nd Floor (1 st Floor as per municipal plan) in IV Block of Silicon ridge, admeasuring 1450 Sq.feet (including common areas and balconies) along with undivided share of land admeasuring 63.Sq.yards out of Ac.3-39 guntas of land in Sy.No. 440/Part, 441/ /A, 470/,471 and 472, situated in Attapur village of Rajendra Nagar Mandal and Municipality, R.R.District Telangana "and bounded on the NORTH :by Open to Sky, SOUTH by Corridor; EAST by Corridor and WEST by Open to Sky. The above suit is posted to 20-12-2024 to call for any objections from the General Public, who may appear and file objections if any on 20-12-2024 at 10:30 AM before the HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE – CUM– XIII ADDL. JUDICIAL METROPOLITAN MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT RAJENDRANAGAR, failing which the case will be decided on the material available on record.

(BY THE ORDERS OF THE HON'BLE COURT)
L.RAVI KUMAR Advocate
#607, Karan Center, Parklane Cross, Secunderabad – 3
(Mbl:9885112112)
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE IIADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 301 OF 2022
IN
O.S.No. 186 OF 2017

Between:-
Smt.HanisanpallyNirmal. ...Petitioner / Plaintiff.
A N D
Sri.Chinnagari Ravinder Reddy & others. ...Respondents / Defendants.
1. Smt. Bandaru Indira S/o.B. Yadav Rao,Age:65 years, Occ: House Hold, R/o.H.No.18-7-599/64-2, outside Gowlipura, Near Chatrinaka, Hyderabad-253. R-50.
2. Smt.AnuradhaGampa W/o.Ravinder Gampa, Aged:63 years, Occ:House Hold, R/o.Fasigunj lane, Mojamjahi Market, HYD. R-51.
3. Smt.PadmavathiGampa W/o. Vinodkuram Gampa, Aged:58 years, Occ:House Hold, R/o.Fasigunj lane, Mojamjahi Market, HYD. R-52.
4. Smt.SavithriGampa W/o. Kushalrao Gampa, Aged:77 years, Occ:House Hold, R/o.Fasigunj lane, Mojamjahi Market, HYD. R-53.
5. Sri.JiteshChauhan S/o. Amruthlal Chauhan, Aged:49 years, Occ:Not known, R/o.H.No.4-5-632, Kutbiguda, HYD-500027. R-54.
6. Sri.Dade Krishna S/o.Laxminarsaiah, Age:82 years, Occ:Business, R/o.H.No. 13-6-480/1, Tallagadda, HYD-500267.. R-55.
7. Aravind Kumar S/o.T.S. Kumar, Aged:48 years, Occ:Business, R/o.H. No.7-1-59/7, Ameerpet, HYD-500016. R-57.
8. Sri.Santhosh Singh S/o.Late Shamlal Singh, Aged:53 years, Occ:Business, R/o.Plot No.47, Hanuman Nagar, Jai Puri Colony, Nagole, R.R.District. R-58.
9. Sri.Karumuri Raviteja Reddy S/o.Umamaheswara Reddy, Age: 34 years, Occ: Employee, R/o.Flat No.6-3-596/77/22/301, Sarada Apartments-2, Naveennagar, Road No.1, Banjarahills, HYD-34. R-60.
10. Sri.Vimal Kumar Sanghvi S/o. Bhawarlal Jain, Age:48 years, Occ: Business, R/o.H.No.15-2-581 & 582, MaharajGunj, Gowliguda, Nampally, HYD. R-61.
11. Smt.KirtiGoel D/o.Laxma Goel, Age: 42 years, Occ: Business, R/o.Flat No.402, Lakeview residency, Patigadda, Secunderabad. R-62.
12. Goukaran Singh S/o.Late Pratap Singh, Age:53 years, Occ: Business, R/o.H.No.14-11-264, Upper Dulpet, HYD-Cell:9246575148. R-70.
13. Abhishek Singh Thakur S/o.Suraj Singh Thakur, Age:38 years, Occ: Business, R/o.H.No.7-1-212/A/37, Shivbagh, S.R Nagar, HYD. R-72.
WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.301 of 2022 to implead you (mentioned the above) as the defendants in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH, Advocate,
Sangareddy Town & District.
Cell:9032815639 / 9490184879.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

పొల్కం వెంకటేష్ చిత్రపటానికి మైనంపల్లి నివాళి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా వద్ద నున్న గాంధీ పార్కులో మంగళవారం పోల్కం వెంకటేష్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సంతాప సభకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, రంగ, విజయ్ కుమార్, నాగరాజు, బాలరాజు యాదవ్, శ్రీరామ్, కన్నా, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి



బోడుప్పల్‌లో..



కీసరలో..



ఘట్‌కేసర్‌లో..

- **టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**

నవతెలంగాణ-బోడుప్పల్

ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి స్వర్గీయ ఇందిరా గాంధీ అని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన జయంతి సభలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలోని బ్యాంకులన్నింటిని జాతీయీకరణ చేసి అందరికి బ్యాంకు సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. గరీబీ హటావో- దేశ్ బచావో అనే నినాదంతో ఈ దేశంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ఆమే చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అమే చూపిన మార్గంలో నడుస్తూ ఈ దేశాన్ని అభివృద్ధి చేయడమే ఆమెకు మనం అందించే ఘన నివాళి అన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కీసరలో..

కీసర మండల కేంద్రం లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బి.రమేష్ గుప్తా , టి .అభిలాష్ , ఏం.వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

దేశంలో పేదరిక నిర్మూలన కోసం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేదరికం నిర్ములన, హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి అని వజ్రేష్ అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలకను గుణంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అద్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బ సాని యాదగిరి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సగ్గు అనిత శ్రీనివాస్, నాయకులు అంజిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో మంగళవారం మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు వై ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి ఏన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బికే శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ రహీం, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, కుట్టి శ్రీనివాస్, డివిజన్స్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, కె చెన్నారెడ్డి, శ్రీరామ్, కన్నెమల్ల నాగరాజు, రామచందర్, ఇస్తారు, యూత్ అధ్యక్షులు జీడి చరణ్ జీత్ గౌడ్, పిట్టల నాగరాజు, బ్రహ్మయ్య, రోజా రమణి, కనక లక్ష్మి, లాస్య తదితరులు పాల్గొన్నారు.

శామిర్‌పేటలో..

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ కొనియాడారు. భారతరత్న, తొలి మహిళ ప్రధాన మంత్రి, స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళ వారం మూడుచింతలపల్లి మండల పరిధిలోని కొల్తురు గ్రామంలో బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అద్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాం7 అధ్యక్షులు నర్సింగరావు, జైపాల్ రెడ్డి , అనంత రెడ్డి, నల్ల యాదగిరి, కమ్మరి బాలక్రిష్ణ, శ్రీకాంత్ గౌడ్ , నర్సిరెడ్డి , మలెష్ , పాండు, మహెష్ , ప్రవిణ్ , తిరుపతి రెడ్డి , నరేష్, నవిన్ చారి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు .

మేడ్చల్‌లో..

మాజీ ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మంగళ వారం మేడ్చల్ మండలంలో ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ పట్టణంలోని సంతోషిమాత ఆలయం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా



నేరేడ్‌మెట్‌లో..



శామిర్‌పేటలో..



మేడ్చల్‌లో..

వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలని కొనియాడారు.రాజభరణాల రద్దు,బ్యాంకుల జాతీయీకరణ,20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి,పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మర్రి నర్సింహ రెడ్డి,కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,రేగు రాజు,శేఖర్ గౌడ్,నడికొప్పు బాలమల్లేష్,సుదర్శన్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,దుర్గం వెంకటేశ్,పోచయ్య,వరదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరి హర క్షేత్రం చిల్కానగర్ దేవాలయ కమిటీ ఫైనాన్స్ కమిటీ కన్వీనర్‌గా బాలచందర్

నవ తెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్‌లో హరిహర క్షేత్రం చిలుకేశ్వర దేవాలయానికి నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.6 కోట్లతో హరి హర క్షేత్రాన్ని ప్రతిష్టాత్మకంగా పున:నిర్మాణం చేస్తున్నారు. ఈ ఆలయాన్ని పూర్తిగా విరాళాలతో నిర్మిస్తున్నారు. నిధుల సేకరణకు సంబంధించిన ఫైనాన్స్ కమిటీకి కన్వీనర్‌గా దేవసాని బాలచందర్‌ను నియమించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ తెలిపారు. దేవసాని బాలచందర్ గతంలో శ్రీరామ జన్మభూమి' రామాలయ



నిర్మాణం కోసం నిధులను సేకరించి మన్ననలు పొందారు. చిల్కానగర్ లో జరిగే బోనాలు, బొడ్రాయి పండగ, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్నారు. చిల్కానగర్‌లో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో పరిసర ప్రాంత పారిశ్రామిక వేత్తలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. వీరు ప్రస్తుతం ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిటీకి కన్వీనర్ గా ఎంపికైన శ్రీ దేవసాని బాలచందర్ మాట్లాడుతూ.. దేవాలయ కమిటీ ఆర్థిక శాఖ కన్వీనర్ నియమించడం పట్ల ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా దేవాలయ పునర్మాణం కోసం అవసరమైన నిధులను తప్పకుండా సేకరిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ బూరుగు రమేష్, అధ్యక్షులు శ్రీ దాసరి కృష్ణ గారు, ఆలయ కమిటీ ప్రధాన సలహాదారులు పెద్దలు శ్రీ శంభు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కోశాధికారి పంతంగి అమృతరావు, శ్రీ బోడ విద్యాసాగర్ గారు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్వంచ విట్టల్, ఆడెపు అంజయ్య, శామీర్పేట చంద్రయ్య, సిద్దిరాజు, బలరాం, వాసు, సంగి స్వామి యాదవ్, ఓర్సు శేఖర్, కావాలి నర్సింహ, పెండం నాగార్జున, మల్లేష్, చోటే మియా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com



యూత్ గేమ్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్, అట్లాంటిక్స్, షార్ట్ పుట్ లాంగ్ జంప్ ఫుట్బాల్ క్రీడలు మంగళవారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 25 కు పైగా స్కూళ్ల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో పల్లవి ఇంటర్నేషనల్,శాంతినికేతన్, గౌతమ్ మోడల్,స్ప్రింగ్ హిల్స్ మోంటేసొరి,హెూలీ ఏంజెల్,శ్రీ చైతన్య,ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్,మాగనస్, సెంట్ పీటర్స్ స్కూల్ నుండి పాల్గొన పిల్లలు త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి సెంట్ పీటర్ శాంతినికేతన్ స్కూల్ చైర్మెన్ జోజి రెడ్డీ పాల్గొన్నారు. డైరెక్టర్ పూజ కిరణ్ రెడ్డీ, ప్రిన్సిపాల్ సుగందిని, యూత్ గేమ్స్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంతు, ఆర్గనైసింగ్ సెక్రటరీ గుండే అర్జున్, దేవదాస్, ఆంటోనీ రెడ్డీ, పిఈటి లు రాజు, జోసెఫ్ రెడ్డీ, అనిల్,వేణు, ప్రభాకర్, రమేష్ లు పాల్గొన్నారు.
నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులందరినీ, విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలి



● తెలంగాణ విద్యుత్ ఆర్డిజన్స్ కన్వర్షన్ జేఏసీ చైర్మెన్ ఈశ్వర్ రావు

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులందరినీ విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలి అని తెలంగాణ విద్యుత్ ఆర్డిజన్స్ కన్వర్షన్ జేఏసీ చైర్మెన్ ఈశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ విద్యుత్ ఆర్డిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్మెన్ ఈశ్వర్ రావు, కన్వీనర్ ఎంఏ వాజీర్ , ఫైనాన్స్ సెక్రటరీ సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యుత్ సంస్థల్లో సుమారు 20వేల మంది ఆర్టిజన్స్‌గా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్మికులందరూ కాంట్రాక్ట్ కార్మికులని 2017లో వీరి సంఖ్య 23667 మంది వీరిలో కొంతమంది రిటైర్ అయ్యారు మరికొంతమంది విద్యుత్ ప్రమాదాలలో చనిపోయారని అన్నారు. రిటైర్ అయిన ఆర్టిజెన్స్ కార్మికులకు కేవలం 40,000 నుంచి 80000 మాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్ గా వస్తుంది సంస్థలో 20 నుంచి 25 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఒక కార్మికుడికి ఇంత చిన్న మొత్తంలో రిటైర్మెంట్ బెనిఫిట్ రావడం చాలా అన్యాయం అన్నారు. అందువలన 20వేల మంది ఆర్టిజన్స్ కార్మికులందరినీ విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాతనే జేఎల్ఎం సబ్ ఇంజనీర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో చైర్మెన్ బి శంకర్, నరేందర్, ఎల్లయ్య, కో కన్వీనర్స్ నాగరాజు, అరవింద కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సాలార్ జంగ్ మ్యూజియంలో భువనగిరి ఫోర్ట్ ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్..



నవతెలంగాణ-ధూల్ పేట్

సాలార్ జంగ్ మ్యూజియంలో భువనగిరి కోటపై ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. వరల్డ్ హెరిటేజ్ వీక్ పురస్కరించుకొని హైదరాబాద్ - ప్రపంచ హరితోత్సవ వారోత్సవాల సందర్భంగా మ్యూజియంలో సృష్టి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ను ఇంటాచ్ కన్వీనర్ అనురాధారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, క్యూరేటర్లు ఘన్శ్యామ్ కుసుమ, అర్ బీ నాయక్, అసిస్టెంట్ కమాండెంట్ వీపీ మురళీధర్, రమేష్ కుమార్, సృష్టి ఫౌండేషన్‌తో కలిసి దీపారాధనతో ఈ ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మ్యూజియం సెంటర్ బ్లాక్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను తిలకించారు. అనంతరం భువనగిరి ఫోర్ట్ చారిత్రక ప్రాముఖ్యతని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ కమాండెంట్ విపి మురళీధరన్, రమేష్ కుమార్, ఐఏఎస్ మేనేజింగ్ ట్రస్టీ సృష్టి ఫౌండేషన్, ఎస్ సజ్జన్ సింగ్, ఎస్ఎస్ ప్రసాద్, ఎస్‌జెఎం స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల నోటికాడి కూడును లాక్కునే ప్రభుత్వ చర్యలను ఖండించండి..



● ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో జరిగిన సంఘటనలపై నిజా నిజాలను తెలుసుకోవడానికి వెళ్తున్న మహిళా సంఘాలను అడ్డుకోవడానికి ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రజా వ్యతిరేక పాలకులు మాత్రమే ఈ రకమైన చర్యలకు పాల్పడతారని అందుకు రేవంత్ రెడ్డి పాలన నిదర్శన మని అన్నారు. పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జిఝూన్సీ, ప్రొఫెసర్ పద్మజాలతోపాటు సజయ్, సిస్టర్ లీజీ, అనసూయ గీత శ్రీదేవి జ్యోతి తదితరులు న్నారు. పోలీసులు అక్రమంగా అడ్డుకోవడం మహిళ లని విచక్షణ లేకుండా వారి పట్ల దౌర్జన్యంగా వ్యవహరించడం దుర్మార్గమైన పద్ధతిని ఇది ప్రజాస్వామికమని చట్ట విరుద్ధమని ఐఎఫ్‌టీయూ భావిస్తుందని తెలిపారు.

నాగ చర్ల పరిసర గ్రామాల ప్రజలు తమకు అన్నం పెట్టే తమ గ్రామాలకు చెందిన భూములను ఫార్మా కంపెనీలకు ఇచ్చేది లేదంటూ.. తమ భూముల పరిరక్షణ కోసం గత ఆరు నెలలుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అయినా రేవంత్ ప్రభుత్వం ఈ భూములను బలవంతంగా తీసుకో వడానికి ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ విషయం విధితమే.. ఈ పరిస్థితుల నేపథ్యంలో లగచర్లలో జరిగిన సంఘటన పై వాస్తవాలు తెలుసుకోవడానికి మహిళా జేఏసీ తరపున హైదరాబాదు నుండి అక్కడికి వెళ్తున్న మహిళ బృందాన్ని బలవంతంగా వెనక్కి పంపడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శమన్నారు. దీని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ఖండించాలని కోరారు. లగచర్ల ప్రజల డిమాండ్ కనుకూలంగా ఆ గ్రామాల ప్రజల భూములను ఆ ప్రజలకే వదిలివేయాల ని ఫార్మా కంపెనీలకు భూములు ఇచ్చే ఆలోచనను ఉపసవరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్..



కొడంగల్‌లోని గిరిజనుల భూములు లాక్కొని ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే లక్షలాది మంది గిరిజనులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం అని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వటం లేదని మూడు, నాలుగు తాండాల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అన్న తిరుపతిరెడ్డి , పోలీసులు కక్ష సాధింపు చర్యగా తాండాలపై పడి మహిళలను చిన్నపిల్లలను , వృద్ధులను చూడకుండా వారిని చిత్రహింసలు పెట్టడం సబాబు కాదన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయా లంటే గిరిజనుల భూములను లాక్కోవడం ఒక్కటే మార్గం కాద న్నారు. ఆ గిరిజనున్న ప్రాంతం కాకుండా వేరే ఎక్కడైనా ఏర్పా టు చేసి నియోజకవర్గ అభివృద్ధి చెయ్యొచ్చు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 144 సెక్షన్ పెట్టే పరిస్థితిని సిగ్గు చేటు అన్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి సోదరుడు తిరు పతిరెడ్డి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో వచ్చి బెది రించడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. తిరుపతిరెడ్డి అనే వ్యక్తి ఎవరు ఆయనకు ప్రభుత్వానికి ఏం సంబంధం ఆయన ఫార్మాకు సంబంధించిన భూములు లాక్కోవడానికి ఆయన ఎవరు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మీ ఫార్మా కంపెనీని ప్రతిపాదనము ఉపసంహరించుకోవాలి. కాదు కూడదు అంటే రాష్ట్రంలో ఉన్న గిరిజనులు అంత రోడ్డు మీదకి వస్తే బయట కూడా తిరగలేరు కాంగ్రెస్ వాళ్ళ బండ్లు కూడా తిరుగలేవు అన్నారు.మీరు ఇలానే చేస్తే రానున్న రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో వస్తున్నాయి దాంట్లో గిరిజనుల సత్తా ఒక కోడంగల్ లోనే కాదు యావత్ తెలంగాణ మొత్తంలో గిరిజనుల సత్తా ఏందో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుచి చూపిస్తాం. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన బిడ్డలను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.

అంబర్‌పేట నియోజకవర్గం హాడ్ హాక్ కమిటీ మెంబర్‌గా ఎడెల్లి భాను ప్రకాష్‌ని సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ సాయిబాబా నియ మించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన పార్లమెంట్ కన్వీనర్ సాయిబాబాకి పార్టీ పెద్దలకి కృతజ్ఞతలు తెలియజేశారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, అల్విన్ కాలనీ ఫేస్2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానం, 15వ వార్షికోత్సవం సందర్భంగా, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆలయాన్ని సందర్శించి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, లింగయ్య, గోపాల్ రెడ్డి, సాయి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



విద్యార్థులకు చదువుతోపాటు
క్రీడలు ఎంతో అవసరం



- స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శరీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ అన్నారు. తెలంగాణ యూత్ గేమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంపల్లిలోని సెయింట్ పీటర్ శాంతినికేతన్ హై స్కూల్లో రాష్ట్రంలోని 16 పాఠశాలలలోని 200 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ వాలీబాల్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు సుమిత్, శుభం ఫైనల్లో గోల్డ్ మెడల్ సాధించగా .. , ఉజిత్ బ్రౌన్ మెడల్, కేషా బ్రౌన్ మెడల్, సిద్ధార్థ సిల్వర్ మెడల్, కబడ్డీలో బ్రౌన్సా మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన తమ స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాల విద్యార్థులను యూత్ గేమ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ఫౌండర్ కెపి హనుమంత్ అభినందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ మాట్లాడుతూ...తమ పాఠశాలలో అన్ని రకాల క్రీడల కోసం ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఎంపికైన తమ పాఠశాల జట్టు మరింత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

విలేకరులపై దాడులకు పాల్పడిన త్రిపుర నిర్మాణసంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోనిత్రిపుర నిర్మాణ సంస్థ దుండిగల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై దిశ దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించారు. ఇందుకు స్పందించిన దుండిగల్ తహసీల్దార్ మతిన్ తన సిబ్బందితో కలిసి ఫీల్డ్ విజిట్ చేసేందుకు మంగళవారం వెళ్లారు. ఆయనతో పాటు కొందరు విలేకరులు ఆ ప్రాంతానికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన దిశ విలేకరి మద్దయ్యను చుసిన త్రిపుర యాజమాన్యం రెచ్చిపోయి కొట్టండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో అక్కడే ఉన్న పలువురు వ్యక్తులు దాడులకు తెగబడి పిడిగుద్దులు గుద్దారు. అక్కడే ఉన్న తహసీల్దార్ కల్పించుకొని దాడులకు పాల్పడుతున్న వారిని అడ్డుకున్నారు. దీంతో బాధితులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తహసీల్దార్ సమక్షంలో నే జర్నలిస్టులపై దాడులకు దిగడం దారుణమన్నారు. చెరువులను, కుంటలను కబ్జాలు చేస్తూ వెలుగులోకి తీసుకువచ్చిన విలేకరుల పై పక్కా ప్రణాళికతోనే దాడిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన దుండిగల్ సిఐ సతీష్ వెంటనే కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దిశ జిల్లా బ్యూరో రవి చందర్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక వెంకట్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి. సాయిబాబా, జర్నలిస్టులు రాందేవ్, లింగస్వామి, రాజు, రామకృష్ణ రెడ్డి, రాజేందర్ పాషా, వై.సాయి పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా, భారత రత్న ఇందిరాగాంధీ 107 వ జయంతి సందర్భంగా మంగళవారం గాంధీ భవన్‌లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, డా. సత్యం శ్రీరంగంలు పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రఘువీరా రెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.



పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజక వర్గంలోని ఆసియాలో అతిపెద్ద కానుక పేరుందిన కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజక వర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనతో పాటు కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌లు పాల్గొని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా.. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ.లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ధీటుగా భారత దేశాన్ని నిలబెట్టడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



దేశ తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో అల్లాపూర్, కేపీహెచ్‌బీ మూసాపేట, బాలాజీ నగర్, బోయిన్‌పల్లి డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు వారు ఇందిరాగాంధీ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గారి జయంతి బర్కతపుర,శ్యామ్ బాబా దేవాలయం వద్ద అనాధలకు దుప్పట్ల పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేపీ మురళీ కృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాలకు,పేదలకు వారి సంక్షేమనికి భూసంస్కరణల ద్వారా పేదలకు భూ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి,ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

10

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

పేదల ఆరోగ్య పెన్నిధి....ముఖ్యమంత్రి సహాయ నిధి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131- కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్ పేయ్ నగర్ కు చెందిన ఎస్. హర్షిణి అనే చిన్నారికి వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ .2 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును మంగళవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అందజేశారు. వివరాల్లోకి వెళితే... గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బేబీ ఎస్.హర్షిణి అనే వ్యక్తి బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.00 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధ పడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన నిరుపేదలు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు.

అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోర్టు తీర్పుపై 'జీఎంఎల్ఏ' హర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై జీఎంఎల్ఏ (ప్రభుత్వ మైనార్టీ అధ్యాపక సంఘం) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ జబీ ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో 16, లెక్చరర్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేస్తూ హైకోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. ఇప్పటికే రెగ్యులర్ అయిన వారిని తొలగించే అవసరం లేదని తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అధ్యక్షులు సయ్యద్ జబీ, నాయకులు అబ్దుల్లా, మొహమ్మద్ మినాజ్ తెలిపారు. కోర్టు తీర్పు పై ధన్యవాదాలు చెప్పారు. కోర్టు పలుమార్లు రెగులరైజేషన్‌కు అనుకూలంగానే తీర్పు ఇచ్చినప్పటికీ.. కొందరు సంఘం నాయకులు కావాలనే కుట్రలతో నిరుద్యోగ విద్యార్థులను రెచ్చగొడుతూ వసూళ్లకు పాల్పడి, పదేపదే కోర్టులకు వెళ్లి క్రమబద్ధీకరణ ఆగిపోయేలా విశ్వప్రయత్నాలు చేశారని వారు విమర్శించారు. అలాంటి నాయకులకు నేటీ కోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. 20 ఏండ్లు పడ్డ కష్టానికి, ప్రభుత్వ కళాశాలలు కాపాడి ఎన్నో లక్షల మంది విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన గురువుల వైపే న్యాయం, ధర్మం ఉందని మరోసారి నిరూపితమైందని వారు తెలిపారు. తాజాగా ప్రభుత్వం 1200 లెక్చరర్ పోస్టులు భర్తీకి పరీక్షల నిర్వహించిందనీ, గ్రూప్-1, గ్రూప్-3, టీచర్ పోస్టులు భర్తీకి ప్రక్రియ చేపట్టిందని గుర్తుచేశారు. నిరుద్యోగ విద్యార్థులు ఇవన్నీ వదిలేసి..కాంట్రాక్ట్ అధ్యాపక రెగులరైజేషన్ విషయాలతో కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృథా అయ్యేలా కుట్రలు చేసిన వివిధ సంఘాల నాయకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి స్వార్థపర నాయకుల మాటలకు నిరుద్యోగ విద్యార్థులు మోసపోయి సమయం వృథా చేసుకోవద్దని సయ్యద్ జబీ హితవు పలికారు.

57 మెట్రో స్టేషన్లకు 'ఐజీబీసీ' సర్టిఫికేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించిన 57 మెట్రో స్టేషన్లకు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) గ్రీన్ ఎగ్జిస్టింగ్ ఎంఆర్‌టీఎస్ ప్లాటినం సర్టిఫికేషన్ లభించిందని ఎల్అండ్‌టీ మెట్రో రైలు వెల్లడించింది. రెడ్ లైన్, బ్లూ లైన్, గ్రీన్ లైన్ కారిడార్లలో ఉన్న అన్ని స్టేషన్లకు ఈ తరహా సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొదటి సంస్థగా నిలించింది. ఇటీవల ఐజీబీసీ ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2024లో ఆ సంస్థ చైర్మెన్ బి.త్యాగరాజన్, సీఈవో క్రిస్టోఫర్ డిలా క్రూజ్, సీఐఐ, ఐజీబీసీ జాతీయ ఉపాధ్యక్షులు సి. శేఖర్ రెడ్డిల చేతుల మీదుగా ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ సీఎండీ కేవీబీ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ చిప్లుంకర్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు హరిత భవిష్యత్ సృష్టించేందుకు తమ సంస్థ చేస్తున్న నిర్విరామ కృషికి ఇది నిదర్శనమన్నారు. పర్యావరణ అనుకూలమైన, నమ్మకమైన ప్రజారవాణాను అందించాలనే తమ నిబద్ధతను ఈ విజయం పునరుద్ఘాటిస్తుందని ఆయన చెప్పారు. ఇది విద్యుత్ పొదుపు, పర్యావరణ అనుకూలతను ధ్రువీకరిస్తాయని వివరించారు.

ఆర్టీసీ కార్మికుల పై వేధింపులు ఆపాలి..



నవతెలంగాణ-ధూల్ పేట్

ఆర్టీసీ కార్మికుల పై వేధింపులు ఆపాలని సీఐటీయు సౌత్ జిల్లా అధ్యక్షులు ఎం మీన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పై సీఐటీయూ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫలక్ నుమా ఆర్టీసీ డిపో ముందు ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ.. ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. బస్సు రూట్లను పెంచి బస్సులను తగ్గించడంతో ప్రయాణికులతో ఆర్టీసి కార్మికులు ఇబ్బందులకు, ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేయాలని, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. పీఎఫ్ ఎస్ఆర్బీ ఎస్బీటీ ట్రస్టులకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణా నాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ బాబర్ ఖాన్, శీను, చిన్న తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సబ్సిడీ త్వరగా అందించాలి



- వివిధ శాఖల అధికారుల సమీక్షలో

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు వివిధ శాఖల ద్వారా అందించిన వాహనాలకు సంబంధించిన సబ్సిడీని వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టీజీ ప్రైడ్ స్కీమ్ కింద ట్రాన్స్‌పోర్టు, ప్యాసింజర్, గూడ్స్ వాహనాలకు సంబంధించిన సబ్సిడీపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందగానే వెంటనే లబ్దిదారులకు చెల్లించాలని సూచించారు. యువత అభిరుచి మేరకు వివిధ పారిశ్రామిక రంగాల్లో శిక్షణ అందించి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం పవన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, డీటీడబ్ల్యూవో కోటాజీ, ఎల్డీఎం సుబ్రహ్మణ్యం, ఐపీవో హేమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణకు ప్రాథమిక నోటిఫికేషన్ : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట్ ఓఆర్ఆర్ జంక్షన్(ఎస్‌హెచ్ 01)వరకు, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డైరీ ఫామ్(ఎన్‌హెచ్-44) వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిపై కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్టర్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన రెవెన్యూ గ్రామాల వారీగా భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, డీఆర్వో వెంకటాచారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్టర్లు, సర్వేయర్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి, ప్రభుత్వం నేరుగా ప్రభుత్వ కార్పోరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎన్ హెచ్ ఎం, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల 2024 -25 కంటినేషన్, రెన్యువల్ త్వరగా ఇచ్చి.. ఎన్‌హెచ్ఎం పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ ఫీ క్షన్ అమలు చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ గౌరవాధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కోఠిలోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాంబాబు యాదవ్ హాజరై ప్రసంగించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలన్నారు. ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్లాబ్ విధానం రద్దుచేసి క్యాడర్ వైస్ బేసిక్ పే ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జీతంపై పది శాతం ఇంక్రిమెంట్ (ఐసిటిసీ, పోలీస్ హెూంగార్డు వలె) ఇవ్వాలని.. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని రద్దుచేసి ప్రభుత్వం నేరుగా లేదా ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈఫి ఎఫ్, ఈఎస్ ఐ కట్టని ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉద్యోగులకు ఇచ్చే పారితోషకం ఔట్



సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో అన్ని విభాగాల కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షప, రాష్ట్ర కోశాధికారి బి సుభాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.రఫీ వోద్దీన్, అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ లతో పాటు పెద్ద ఎత్తున సంఘ నాయకులు పాల్గొన్నారు.

మూసాపేట డివిజన్ జనతా నగర్ ఇందిరా నగర్ బస్తీల్లో, నూతన సీసీ రోడ్డు ఏర్పాటును.. అక్కడ నివసించే ప్రజలు కొన్ని అనివార్య కారణాలతో ఆపుతున్నారని, కార్పొరేటర్ దృష్టికి రావడంతో.. కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ అక్కడికి చేరుకొని ఏఈ వర్షిని, రంజిత్, కాంట్రాక్టర్‌లతో కలిసి బస్తీ ప్రజలతో చర్చించారు. సీసీ రోడ్డు పనులు ఏ రకంగా చేయాలని, స్థానికుల అభిప్రాయాలను సేకరించి, వారికి అణుగుణంగా, ఇండ్లలోకి నీరు వెళ్లకుండా చూసే బాధ్యత అధికారులే తీసుకుంటారని హామీ ఇచ్చారు. బస్తీ వాసులు అంగీకరించారు. కావున సీసీ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపిన కార్పొరేటర్ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , కాలనీవాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్
- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఏఐఎస్ఎఫ్ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ నమోదు కార్యక్రమానికి విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పుట్ట లక్ష్మణ విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ పోరాటస్ఫూర్తితో తమ హక్కులకోసం, సమస్యల పరిష్కారంకై ఉద్యమించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య, ఓయూ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, అరేకంటి భగత్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన వార్షికోత్సవాలు



నవ తెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన వార్షికోత్సవలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. నరసింహ మాట్లాడుతూ.. 60 ఏండ్ల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ. తెలంగాణ విద్యార్థి యువకుల, ప్రజల బలిదానాలతో ఏర్పడ్డ స్వరాష్ట్ర తెలంగాణలో గడిచిన దశాబ్ది కాలం కేసీఆర్ కుటుంబ పాలనలో మగ్గిపోయింది. స్వరాష్ట్ర తెలంగాణలో కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజలు ఆశించిన పాలనకు పూర్తి విరుద్ధంగా అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే కేసిఆర్ ప్రజల ఆశయాలను ఆకాంక్షలను తుంగలో తొక్కారు. స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే ఆత్మగౌరవంతో తమ వాహనాలకు టీజీ అనే పదాన్ని ఎవరికి వాళ్ళ పెట్టుకున్నారు. కానీ కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీజీ పదాన్ని కాకుండా టీఎస్ అనే పదాన్ని అధికారికంగా అమలు చేశాడని తెలంగాణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కేసిఆర్ రాజనీతి పరిభాషలో టీఎస్ లేదా తెలంగాణ స్టేట్ అంటే తెలంగాణ రాజ్యం ఈ తెలంగాణ రాజ్యంలో సర్వస్వం నేను చెప్పిందె శాసనం, నా కుటుంబం తప్ప మిగతా వారికి ఎవరికీ అధికారం లేదు అనే రీతిలో వ్యవహరించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష పాత్ర లేకుండా చేసి, ప్రశ్నలకు, నిరసనలకు, అధికార వికేంద్రీకరణ, స్వేచ్ఛాయుత జీవన విధానం లేకుండా, ఇందిరా పార్క్ ధర్నా చౌక్ ఎత్తివేసి ప్రశ్నించిన వారిని అణగదొక్కి, ప్రో కోదండరాం లాంటి ఉద్యమ కారుడి ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసిన విధానం అందరికి విధితమే అని పేర్కొన్నారు. ఆ కుటుంబంలోని ఆ నలుగురు తప్ప క్యాబినెట్ మంత్రులకు కూడా పవర్ లేకుండా చేసి డమ్మీలుగా చిత్రీకరించిన తీరుని తెలంగాణ సమాజం నిశ్చితంగా పరిశీలించింది. మరో నిర్ణయం సమగ్ర కుటుంబ సర్వే కోసం ఆగ మేఘాల మీద ఆర్డర్ ఇచ్చి వివిధ రాష్ట్రాలకు దేశాలకు వలస వెళ్లిన వారిని కూడా రప్పించి సమగ్ర కుటుంబ సర్వే జరిపి ఆ సర్వేని బహిర్గతపరచకుండా, సమాజాని విచ్ఛిన్నం చేయడం కోసం ప్రణాళికలు రూపొందించి, కులాల పేరు మీద పథకాల రూపకల్పన చేసి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న తెలంగాణ సమాజాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ సమూహాలలో కొన్ని కులాలను చేరదీసి, మరికొన్ని కులాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణచివేశారు. ఉదాహరణకు గొర్రెల పథకం ద్వారా ఒక కులాన్ని చేరదీయడం, అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులానికి మంత్రి పదవి ఇవ్వకుండా ఆ సామాజిక వర్గం చెందిన మొదటి డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యను అవమానకర రీతిలో తొలగించిన విధానం, మహిళా సంఘాలను నిర్వీర్యం చేయడం, గ్రామాల్లో ఎంతో ప్రాముఖ్యమైన వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను కుట్రపూరితంగా తొలగించి, ధరణి పేరు మీద భూ అక్రమాలకు తెరతీసిన విధానాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. వీటన్నిటికి వ్యతిరరేకంగా ప్రజాపాలనందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దేశ చరిత్రలో అద్భుతమైన ఘట్టమని తెలిపారు. మేధావులు, తెలంగాణ ఉద్యమ కారులు, కవులు, రచయితలు, వాగ్గేయకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు కాంగ్రెస్ పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న తీరు చూస్తుంటే తెలంగాణ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలన మీద బలమైన నమ్మకం, విశ్వాసం ఉందని చెప్పడంలో ఎలాంటి అతియో శక్తి లేదని నరసింహ పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈ నుంచి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది



- బయో ఫ్యాక్టర్ సీఓఓ రామడుగు ప్రవీణ్

నవతెలంగాణ-బంజారా హిల్స్

భూసార పరీక్షలు నిర్వహించడంతోపాటు ఎలాంటి హానికర రసాయనాలు వాడకుండా దిగుబడులను పెంచడంతో ఆక్వా, పౌల్ట్రీ రంగాలలో బయో ఉత్పత్తులను తయారు చేస్తున్న తమ సంస్థకు ఎంఎస్ఎంఈ నుంచి అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డిజిటల్ మార్కెటింగ్ హెడ్ నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సౌత్ ఇండియా సేల్ సేడ్ సత్యనారాయణతో కలిసి మాట్లాడారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ డాక్టర్ అభిజిత్ రాయి చేతుల మీదుగా గ్లోబల్ గోల్డెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులను తమ సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ రెడ్డి అందుకున్నట్లు చెప్పారు. దేశంలోనే రసాయన రహిత వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంలో బయో ఫ్యాక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వచ్చే ఏడాది నాటికి దేశమని అన్ని రాష్ట్రాలలో తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. చిన్న చిన్న కమతాలలో వ్యవసాయం చేసుకునే వ్యవసాయదారులకు 16 రకాల పరీక్షల నిర్వహించి రాబోయే ఉపద్రవాలను ఎదుర్కొనేలా బయో ఉత్పత్తులను అందజేస్తున్నట్లు చెప్పారు.

మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలి



- టీఎమ్‌కెఎమ్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం టీఎమ్‌కెఎమ్‌కెఎస్ హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల మత్స్య మహిళల సంయుక్త జిల్లా సదస్సును మంగళవారం హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు కొప్పు పద్మ అధ్యక్షతన తుకారం గేట్ గంగ పుత్ర సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎమ్‌కెఎమ్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ హాజరై అయిన మాట్లాడారు. హైదరాబాద్, మేడ్చల్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గతంలో మత్స్య మహిళ పారిశ్రామిక సంఘాలలో ఉన్న సభ్యులకు మత్స్య మిత్ర గ్రూపులు ఎర్పాటు చేసిందని అదే విధంగా మత్స్య మహిళలు ప్రతి నెల పొదుపు వేసుకొని బ్యాంకు ద్వారా లావాదేవీలు నడిపించారని కానీ తెలంగాణ రాష్టం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రూపులను పునరుద్ధరించి వారికి 100శాతం సబ్సిడితో 5 లక్షల రూ రుణాలు ఇవ్వాలని 50 సం!! రాలు నిండిన మత్స్య మహిళలకు వారికి వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, మత్స్యకారుల అభివృద్ధికై ప్రతి మహిళా సొసైటీకి మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలి ఒక్కో గ్రూపుకి 10 లక్షల రూ. ఇవ్వాలని, చేపల మార్కెట్లలో మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించాలని మత్స్య మహిళల జిల్లా సదస్సులో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఠా విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు గండ్ల అమరావతి, కుంట పుష్పలత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు బక్కి బాలమణి, జిల్లా ఉపాధ్యక్షులు మమిడ్ల జగదీష్, జిల్లా ఉపాధ్యక్షురాలు గుడిపల్లి కనకతార, నవనీత, బి.లక్ష్మీ,మంజుల, పాల్గొన్నారు

నూతన కమిటీలు..

టీఎమ్‌కెఎమ్‌కెఎస్ మత్స్య మహిళ విభాగం హైదరాబాద్, మేడ్చల్ జిల్లా కమిటీలు రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పు పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఠా విజయ్ కుమార్ అధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కన్వీనర్‌గా గండ్ల అమరావతి, కో కన్వీనర్లుగా కాడభోయిన అరుణ, బి.లక్ష్మి, మంజుల, పెద్ది అరుణ, 9 మందితో కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీఎమ్‌కెఎమ్‌కెఎస్ మత్స్య మహిళ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ బక్కి బాలమణి, కో కన్వీనర్లు చిల్కురి సత్యవతి, గుడిపల్లి కనకతార, కర్రెల్లి నవనీత, చంద్రి పూష్ప, రాజమని కైరంకొండ భాగ్యలక్ష్మికైరంకొండ ఓమేశ్వరీ 9 మందితో కమిటీలు ఎన్నుకున్నారు. గాండ్ల అమరావతి హైదరాబాద్ జిల్లా కన్వీనర్, బాక్కి బాలమణి, మేడ్చల్ జిల్లా కన్వీనర్ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం మత్స్య మహిళ ఆర్గనైజింగ్ కమిటీలు ఎన్నుకున్నారు.